నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 6-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 28 పేజీలు:6 వెల: రూ.1/-

భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మంత్రి మహేందర్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 5:భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం విడుదల చేసిన ప్రకటన లో ఆయనగత రెండు రోజుల నుంచి కురుస్తున్న బారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు వికారాబాది జ్లాలోని పాఠశాలలకు, కళాశాలలకు సెలవులను ప్రకటించిన నేపథ్యంలోఅవసరమైతే తప్ప ప్రజలు బయటికి రారాదని అన్నారు.వాగులు, వంకలు నీటితో నిండి పొర్లుతున్నందునా రైతులు పొలాల్లోకి అవసరమైతే తప్ప వెళ్ళరాదన్నారు.కరెంటు స్తంభాలను, తీగలను ముట్టుకోవద్దని చెప్పారు.జిల్లాల్లో కలెక్టర్ తో పాటు అధికారులందరూ స్థానికంగా ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి మహేందర్ రెడ్డి ఆదేశించారు.

పేద వధువు వివాహానికి వెస్సో ట్రస్ట్ ఆర్థిక సహాయం

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆర్థికంగా నతంనతమవుచున్న నిరుపేదలకు'వెస్సో ట్రస్ట్' చేయూతనందిస్తుంది.ఇందులో బాగంగా హైదరాబాద్ జగద్గిరి గుట్ట నివాసి శ్రీమతి ఉప్పల పద్మ భర్త ఆటో డ్రైవర్ గా పని చేస్తూ రెండు సంవత్సరాల క్రితం గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. వీరికి ముగ్గురు కుమార్తెలు. భర్త జీవించి ఉన్న కాలంలో ఇద్దరు కుమార్తెల పెళ్లిళ్లు జరిగినవి. కుటుంబ పోషణకై మూడవ కూతురు చి. హిరణ్మయి తో కలిసి తల్లి పద్మ స్థానిక కంపెనీలో సుమారుగా పది వేల రూపాయల నెల జీతానికి పనిచేస్తున్నారు. హిరణ్మయి వివాహం ఆగస్టు 30వ తారీఖున జరిగింది. స్థానిక కుతుబుల్లాపూర్ నాయకుల ద్వారా వెస్సో గురించి తెలుసుకొని హిరణ్మయి వివాహానికి ఆర్థిక సహాయం చేయమని తల్లి పద్మ వెస్సో ని ఆశ్రయించగా, వెస్సో గౌరవ దాతల సహకారంతో రూ.37,500/- అందచేసింది.ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ కూతురు వివాహం జరుపటానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పద్మ గారికి సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మదర్ థెరీసా సేవలు వెలకట్టలేనివి : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, సెప్టెంబర్ 5: గొప్ప మానవతామూర్తి, మానవాళి సంక్షేమానికి తన జీవితాన్ని దారపోసిన మదర్ థెరీసా సేవలు శ్లాఘనీయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మదర్ థెరీసా వర్ధంతి సందర్భంగా కాజీపేట ఫాతిమా చౌరస్తాలో మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడో మాసిడోనియాలో పుట్టి, మన దేశానికి వచ్చి, మిషనరీ సంస్థను పెట్టి, ఇక్కడి ప్రజలకు అమ్మలా సేవలు చేయడం గొప్ప విషయం అన్నారు.

మదర్ థెరీసా స్ఫూర్తితో మిషనరీ సంస్థలు కుల,మతాలకు అతీతంగా నిరుపేదలకు సాయం చేస్తున్నాయని, రానున్న రోజుల్లో వారి సేవలను ఇంకా ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు మరిన్ని అవసరం అయ్యే పనులను చేపట్టాలని మంత్రి కోరారు. మంచి పనులు చేపట్టే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

మదర్ థెరీసా విగ్రహ ప్రాంగణంలో మొక్క నాటుతున్న మంత్రి ఎర్రబెల్లి

అలాగే వల్మీడి గ్రామంలో నిన్న జరిగిన శ్రీ సీతారామచంద్ర దేవాలయ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి బిషప్ రావడం పట్ల మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మదర్ థెరీసా విగ్రహ ప్రాంగణంలో మంత్రి ఎర్రబెల్లి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దేశం పేరు మార్పుపై కాంగ్రెస్ ఆగ్రహం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాష్ట్రపతి భవన్ మన దేశం పేరును 'భారత్' అని పేర్కొనడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జీ20 దేశాధినేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 9న రాష్ట్రపతి భవన్‌లో విందు ఇస్తున్నారని, ఈ విందుకు హాజరుకావాలని కోరుతూ అతిథులకు పంపిన ఆహ్వాన పత్రికల్లో మన దేశం పేరును ఇండియా అని కాకుండా భారత్ అని పేర్కొన్నారని మండిపడింది. సాధారణంగా 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' అని పేర్కొంటారని, ఈ ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని రాశారని తెలిపింది.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరామ్ రమేశ్ మంగళవారం ఇచ్చిన ట్వీట్‌లో, "అయితే ఈ వార్త నిజమే. సెప్టెంబరు 9న జరిగే జీ20 విందు కోసం ఆహ్వాన పత్రాలను రాష్ట్రపతి భవన్ పంపించింది. దీనిలో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' అని పేర్కొనడానికి బదులుగా, 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని రాశారు. ఇప్పుడు రాజ్యాంగంలోని అధికరణ 1 ఈ విధంగా ఉంటుంది : 'భారత్, అంటే ఒకప్పటి ఇండియా, రాష్ట్రాల యూనియన్.' కానీ ఇప్పుడు ఈ 'రాష్ట్రాల యూనియన్' దాడికి గురవుతోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు.జీ20 దేశాధినేతల సదస్సు న్యూఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 9, 10 తేదీల్లో జరుగుతుంది. ఈ ఏడాది జీ20 దేశాల కూటమికి భారత దేశం అధ్యక్షత వహిస్తోంది.

నేటి కందం- నేటికి అందం

కం॥ పుష్పకమును చదివి చదివి
మస్తకమున నిలిపి నిలిపి మంచి విషయమున
కస్తరిగ మలచి మలచి
సుస్వరగ మొనర్చి పలయు ప్రజలందరికిన్ ॥

-రాధశ్రీ

(సెప్టెంబర్ 6 ప్రపంచ పుస్తక పఠన దినోత్సవం..) సెల్:9494481210

విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసే భాధ్యత ఉపాధ్యాయులదే

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: విద్యార్థులు విభిన్న సామర్థ్యాలు, ప్రతిభ, సామాజిక నేపథ్యం కలిగి ఉంటారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల అవసరాలను గుర్తించి అందించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసే పనిని తమ బాధ్యతగా గుర్తించి ఉపాధ్యాయులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు సబితా ఇంద్రారెడ్డి. మంగళవారం రవీంద్ర భారతిలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఆమె ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ గురువులను జీవితాంతం గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకునే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించే విధంగా విద్యా భోధన చేయాలని మంత్రి కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో విద్య సంస్థల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తున్నామని తెలిపారు. టీచర్ పోస్టులను భర్తీ చేస్తూ విద్యారంగం అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యారంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించి అధిక మొత్తంలో నిధులను కేటాయిస్తున్నామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 29,611 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. పాఠశాల విద్యలో అద్భుతమైన మార్పుకు నాంది పలుకుతున్న మన ఊరు మన బడి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 26 ,065 పాఠశాలల్లో 3 సంవత్సరాల్లో 3 దశల్లో రూ. 7,289 కోట్లతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు రాష్ట్రంలో 1,94,370 మంది విద్యార్థులతో 682 గురుకులాలు ఉండగా, 2023 నాటికి7,44,759 మంది విద్యార్థులతో 1517 గురుకులాలకు చేరుకున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత 2017లో మొదటిసారిగా టీఆర్‌టీ నిర్వహించి 8972 పోస్టులను భర్తీ చేశాం. ప్రస్తుతం డీఎస్సీ ద్వారా 5089 ఉపాధ్యాయ పోస్టులను, 1523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌ను భర్తీ చేయబోతున్నామని తెలిపారు. టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో 520, కాలేజియేట్ ఎడ్యుకేషన్‌లో 280, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో 3096 పోస్టులను రెగ్యులరైజ్ చేయడం జరిగిందని తెలిపారు. గురుకులాల్లో 11,715 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, మరో 12,150 బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల ప్రక్రియ కొనసాగుతున్నదని సబిత పేర్కొన్నారు.ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు వాణిదేవి, రఘోత్తం రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు ఆయాచితం శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, వైస్ చైర్మన్లు వెంకటరమణ, ఎస్.కె.మహమూద్, పాఠశాల విద్య సంచాలకులు శ్రీ దేవసేన, వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, సెప్టెంబర్ 5: రాజకీయ వేత్తగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ అనేక సేవలు అందించారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ ఉర్సు గుట్ట హంటర్ రోడ్ నందు ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.

అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మన ఊరు- మనబడి పథకం ద్వారా అన్ని పాఠశాలలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో పాటుపడుతోందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. ఉపాధ్యాయుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారిపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 5: నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మలక్‌పేటలోని మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర యువజన సర్వీసుల విభాగం సహకారంతో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ను ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఒకప్పుడు ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ చక్కర్లు కొట్టాల్సి వచ్చేది. నో వెకన్సీ బోర్డుతో నిరుద్యోగులు తిప్పలు పడేవారు. స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో జాబ్ మేళా ద్వారా ముంగిట వద్దకే వచ్చి ఉద్యోగాలు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కృషితో ఎన్నో బహుళార్థ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు.గతంలో బ్రతకడానికి దుబాయ్ , బొంబాయి కి ఎంతో మంది పోయేది. బ్రతకాలంటే హైదరాబాద్ పోవాలి. తెలంగాణ వెళ్లాలి. అనే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని కొనియాడారు. ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ జాబ్‌మేళాను నిరుద్యోగ యవత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మలక్‌పేటలోని విద్యార్థులు, యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జాబ్‌మేళాను ఏర్పాటు చేశామని వెల్లడించారు.

సుమారు 60 కంపెనీలల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఆఫర్ లెటర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎం.ఏ.సలం షాహీద్, మినాజుద్దీన్, నాయకులు షేక్ మొహియుద్దీన్, సైఫుదీన్ షఫీ, అలీం తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రాజెక్టుకు పెరుగుతోన్న వరద ఉధృతి

-ప్రాజెక్టు 5 గేట్లను ఒక్కో అడుగు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల

నల్లగొండ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్న విషయం తెలిసిందే. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతోంది. దీంతో ప్రాజెక్టు 5 గేట్లను ఒక్కో అడుగు మేర ఎత్తి 3250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.హైదరాబాద్ జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులకు కూడా వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఈ క్రమంలో హిమాయత్ సాగర్ ప్రాజెక్టు 4 గేట్లు, ఉస్మాన్ సాగర్ 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో మూసీకి వరద పోటెత్తింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను కూడా అధికారులు అప్రమత్తం చేశారు.బంగాళాఖాతంలో కోస్తాంధ్ర తీరంపై అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ పరిసరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

తెలంగాణాలో రూ. 700 కోట్లను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది నాఫ్కో

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దుబాయిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతంగా ప్రారంభమైంది. తన పర్యటనలో భాగంగా పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు కేటీఆర్. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టబడితో మంత్రి కేటీఆర్ తన పర్యటన ప్రారంభించారు. అగ్నిమాపక సామాగ్రి తయారీలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన యూఏఈ దిగ్గజ సంస్థ ఔంఈఈఆ కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో రూ. 700 కోట్లను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు మంత్రి కేటీఆర్‌తో కంపెనీ సీఈవో ఖాలిద్ అల్ ఖతిబ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. తెలంగాణ రాష్ట్రంలో తమ అగ్నిమాపక సామాగ్రిని తయారు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఇందులో భాగంగా రూ. 700 కోట్ల భారీ పెట్టుబడిని పెడుతున్నట్లు తెలిపింది. తెలంగాణతోపాటు భారతదేశం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అగ్నిమాపక సామాగ్రి, అగ్నిమాపక సేవల అవసరం భవిష్యత్తులో భారీగా పెరుగుతుందని విశ్వాసం తమకుందని నాఫ్కో తెలిపింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్ భారతదేశ డిమాండ్‌కు సరిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.దీంతోపాటు తెలంగాణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలన్న మంత్రి కేటీఆర్ ప్రతిపాదనకు కంపెనీ అంగీకారం తెలిపింది. ఈ ట్రైనింగ్ అకాడమీ ద్వారా దాదాపు 100కు పైగా దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ సంస్థ నైపుణ్యాన్ని, అగ్నిమాపక శిక్షణను తెలంగాణ కేంద్రంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ సీఈవో మంత్రి కేటీఆర్‌కు తెలియజేశారు.

ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 5 : మూడోసారి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడబోతోందన్న సంకేతంతోనే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికల పేరిట కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తోందని అటవీ, పర్యావరణ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ధ్వజమెత్తారు. నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలోని రూ.20 లక్షలతో నిర్మించే ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఎన్ని కుట్రలు పన్నినా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే అవుతారని, బీఆర్ఎస్ సర్కారే కొలువుదీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రాంతీయ పార్టీల ఉనికిని కొల్లగొట్టేందుకే కేంద్రం కావాలని జమిలి ఎన్నికల అంశం తెరమీదికి తెచ్చిందని ఆరోపించారు.

తెలంగాణలో నవంబర్, డిసెంబరు మాసాల్లో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా జమిలిపై ప్రజలు ఆలోచించే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. బీజేపీ ఓడిపోతోందన్న భయంతోనే జమిలి పేరిట ఎన్నికలను వాయిదా వేసేందుకు కుట్ర పన్నుతోందని, దీనిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 5కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థి ఎవరనేది క్లారిటీ లేని నాయకులు ప్రజా సంక్షేమం ఎలా చేస్తారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంచి పేరు తెచ్చి పెడుతున్నాయని..అదే ఉత్సాహంతో ప్రజలకు మరింత సేవలు అందించే దిశగా కార్యకర్తలు ముందుకు నడవాలని ఎమ్మెల్యే అన్నారు. జైనథ్ మండలంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామన్న సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు

మొదట జైనథ్ బస్టాండు నుంచి చేరికల కార్యక్రమం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ యాసం నర్సింగ్ రావు, మాజీ మండల ఉపాధ్యక్షుడు అల్లూరి కల్పప్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నాగన్న విఠల్‌తో పాటు మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి, మరో 500ల మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సుప్రీం తీర్పు వచ్చేవరకు చర్యలు నిలిపేయండి.. కేంద్ర ఎన్నికల సంఘానికి కృష్ణమోహన్ రెడ్డి లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం కేసులో పదవి పోగొట్టుకున్న గద్వాల మాజీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 11న విచారణ జరుగుతుందని, అప్పటి వరకు తదుపరి చర్యలు నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఓ లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేశారు.

హైకోర్టు తీర్పు ఆధారంగా డీకే అరుణను ఎమ్మెల్యేగా పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశిస్తూ చీఫ్ సెక్రటరీ, అసెంబ్లీ కార్యదర్శికి లేఖలు కూడా రాసింది. ఈ నేపథ్యంలో కృష్ణమోహన్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీ బయల్దేరి వచ్చి కేంద్ర ఎన్నికల సంఘానికి మొర పెట్టుకున్నారు.

పుస్తక పఠనానికి ఆదరణ తగ్గుతోందా..!

(06 సెప్టెంబర్ 'జాతీయ పుస్తక పఠన దినం' సందర్భంగా)

పుస్తకం హస్తభూషణమే కాదు మస్తష్క వికాసనం కూడా అని మనకు తెలుసు. పుస్తక పఠనం ఓ చక్కని అలవాటు. జ్ఞాన భాండాగారంగా పూజించబడే పుస్తకాలను సరస్వతి రూపాలుగా కొలుస్తాం. పుస్తకం విశ్వాన్ని పరిచయం చేస్తుంది, వింతలు విడ్డూరాలను విప్పి చూపుతుంది. పుస్తకం మానవాళి మేధోశక్తిని పోషిస్తుంది. పుస్తకం అక్షరాల కుప్ప కాదు, జ్ఞాన జ్యోతిని వెలిగించే ఇంధనం. పుస్తకం మనో నేస్తం, సమాజోద్ధరణకు ఊతం. ప్రపంచాన్ని పరిచయం చేస్తూ, నూతన ఆవిష్కరణాగ్నికి ఆజ్యం పోసేది పుస్తక పఠనమే. లోక రీతు, శాస్త్ర ప్రగతులు, సాంకేతిక జిలుగులు, అజ్ఞానాన్ని పారద్రోలే మహోజ్వల వెలుగులను నింపగల మహాశక్తివంతమైంది పుస్తకమే కదా. జ్ఞాన లోతులను పరిచయం చేస్తూ, ప్రపంచ సమస్యలకు సరైన సమాధానం ఇవ్వగల మోధో నిధి పుస్తకమే. పుస్తక ప్రాధాన్యతను గుర్తించి పుస్తక పఠనానికి జీవనశైలిలో సింహభాగం కేటాయించాడాన్ని ప్రోత్సహించే కృషిలో భాగంగా ప్రతి ఏట 06 సెప్టెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక పఠన దినోత్సవం (నేషనల్ రీడ్ ఏ బుక్ డే)" పాటించుట జరుగుతోంది.

జ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయాలు :

గ్రంథాలయాల సందర్శన, వ్యక్తిగత గ్రంథాలయాన్ని నిర్మించుకోవడం, పుస్తక పఠన సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, విలక్షణ పుస్తకాల సేకరణ చేసే అభిరుచిని కలిగి ఉండడం, స్నేహితులు పుస్తకాలను మార్చుతుంటూ చదువు కోవడం, పుస్తక పఠన ప్రాధాన్యతలను వివరించడం, పుస్తక పఠన పోటీల నిర్వహణ, పాఠశాలల్లో పుస్తక పఠనాన్ని ఆదరించడం, పుస్తకాన్ని జీవితకాల నేస్తంగా భద్రపరుచుకోవడం లాంటి అంశాలను జాతీయ పుస్తక పఠన దిన వేదికల్లో విద్యార్థుల ముందు చర్చించాలి. 1990లో హోవర్డ్ బెర్గ్ రికార్డు స్థాయిలో నిమిషానికి 25,000 పదాలు చదవడంతో అత్యంత వేగంగా చదివిన వ్యక్తిగా గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. సాధారణ పాఠకులు నిమిషానికి 300 వరకు పదాలు చదువగలుగుతారు. అన్నీ జోన్స్ అనబడే పాఠకురాలు హారీ పోట్టర్ పుస్తకాన్ని నిమిషానికి 4,200 పదాల వేగంతో 47 నిమిషాల్లో చదివి ప్రపంచ పఠన బహుమతిని గెలుచుకున్నారు. మన పిల్లలు ఘన కార్యం చేసినపుడు ఓ మంచి పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడాన్న తల్లితండ్రులు పాటించాలి. పుస్తక పఠనాభిరుచితో మోధో వ్యాయామం జరిగి చురుకుగా తయారవుతారు. వాడవాడలా పుస్తక క్లబ్‌లు ఏర్పాటు చేయాలి.

పుస్తక పఠన ప్రయోజనాలు :

పుస్తకాలు అపూర్వ వినోద, విజ్ఞాన కోవెలలుగా భావించబడాలి. పుస్తకాన్ని పది మందికి అందుబాటులో ఉంచుట ద్వారా విజ్ఞాన వితరణకు దోహదపడిన వారమవుతాం. జ్ఞాపకశక్తిని పెంపొందించుట, ఏకాగ్రతను సాధించుట, మానసిక ఒత్తిడిని కలిగించుట, కాస యంత్రంగా పని చేయుట లాంటి ఇతర ప్రయోజనాలు పుస్తక పఠనంతో కలుగుతాయి. పుస్తక పఠనంతో జీవన సంక్లిష్టతలను అధిగమించడం, మేధావిగా రాణించడం, సృజనను పెంపొందించడం, జ్ఞాపకశక్తిని పెంచడం, అనుమానాలను/అజ్ఞానాన్ని తరిమేయడం, పదకోశాలను పెంచుకోవడం,జీవన లక్ష్యాలను అధిగమించడం, జీవనోపాధిని పొందడం, కుటుంబ సభ్యులను విద్యావంతులుగా మార్చడం, సహానుభూతిని పోషించడం, నిద్ర సమస్యలు తొలగడం, వినోద విందులు చేసుకోవడం, విద్యావంతుడిగా గుర్తింపు పొందడం, మెదడు చురుకుదనం పెరగడం, ప్రేరణ కలిగించడం, నైపుణ్యాలను పొందడం, పలు ప్రశ్నలకు సమాధానాలు లభించడం, మంచి స్నేహితులను పొందగలగడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

నేటి నానో, డిజిటల్ విప్లవయుగంలో పుస్తక పఠనాభిరుచి పలుచబడుతోంది. చదవడం మానేసి టివి/గూగుల్ సైట్స్ చూసే కల్చర్‌ను అలవర్చుకుంటున్నాం. బుక్ కల్చర్‌ను నిర్లక్ష్యం చేస్తూ లుక్ కల్చర్‌కు అలవాటు పడుతున్నాం. గూగులమ్మ కన్న పుస్తక సరస్వతే మిన్న అని విద్యార్థులకు వివరిద్దాం. జ్ఞాన సంపదను తరతరాలకు అందజేస్తున్న పుస్తకాలు మనకు అపూర్వ ఆస్తులుగా నిలవాలి. పుస్తకాన్ని నమ్మిన వారు పుణీతులైనారు. అక్షరాలు కొలువైన పుస్తకాలు సమాజ ప్రగతి రథాలుగా మారాలి. ప్రపంచ మానవాళిని అక్షరాస్యులుగా, విద్యావంతులుగా మార్చగలిగే నిశ్శబ్ద శక్తిరూపం పుస్తకమే అని గమనించి పుస్తక పఠనాన్ని మహాయజ్ఞంగా కొనసాగిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయంపై హైదరాబాద్‌లో జీ20 సాంకేతిక వర్క్‌షాప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఏఆర్ఈ), వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ 2023 సెప్టెంబర్ 4-6 తేదీలలో "వాతావరణాన్ని తట్టుకోగల వ్యవసాయం"పై జీ20 టెక్నికల్ వర్క్‌షాప్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది. వాతావరణ మార్పుల సవాళ్లను చర్చించడానికి మరియు హైలైట్ చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒకచోట చేర్చడం మరియు వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో దేశాల నైపుణ్యాలు మరియు సామర్థ్యాలను మెరుగుపరచడానికి సహకారం మరియు సమాచార మార్పిడిని నొక్కి చెప్పడం వర్క్‌షాప్ లక్ష్యం.

మూడు రోజుల కార్యక్రమం ఈరోజు ప్రారంభ సెషన్‌తో ప్రారంభమైంది. దీనికి కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే హాజరయ్యారు. మొదటి రోజు "వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయ పరిశోధన అవసరాలు మరియు ఆవిష్కరణలు" పై దృష్టి కేంద్రీకరించబడింది. ఇందులో ప్రముఖ వక్తలు వ్యవసాయంలో స్థితిస్థాపకతను సాధించడానికి వారి వారి దేశాలలో వారి అనుభవాలను పంచుకున్నారు. వ్యవసాయ ఆహార వ్యవస్థలో అనిశ్చితిని తగ్గించడానికి ఈ ఉద్భవిస్తున్న సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన శాస్త్రీయ మరియు వినూత్న పరిష్కారాలను కూడా వారు వివరించారు. ఈ కార్యక్రమానికి జీ20 సభ్య దేశాలు, అతిథి దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థలు (ఐఓలు) నుండి విదేశీ ప్రతినిధులు సహా ప్రముఖులు హాజరవుతున్నారు. వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు ఇతర మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. వ్యవసాయ పరిశోధనలో ప్రధానంగా వాతావరణ మార్పు మరియు ఇతర సాంకేతికతలు మరియు గ్లోబల్ సందర్భంలో వ్యవసాయ స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన పద్ధతులపై వివిధ అంశాలపై సాంకేతిక సెషన్లలో చర్చించారు.

వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే మాట్లాడుతూ.. వ్యవసాయం అత్యంత సున్నితమైన రంగం అని మరియు ఇప్పటికే జి 20 దేశాలలో జరుగుతున్న వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాలను మనమందరం ఇప్పటికే అనుభవిస్తున్నామని, ఈ వర్క్‌షాప్ నుండి వెలువడే సిఫార్సులు వాతావరణాన్ని తట్టుకోగల వ్యవసాయాన్ని సాధించే దిశగా దిశానిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

డిఏఆర్ఈ సెక్రటరీ మరియు ఐకార్ డీజీ డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ.. భారతదేశంలోని వ్యవసాయం వాతావరణ మార్పు మరియు వైవిధ్యానికి గురవుతోందని చెప్పారు. ఇటీవలి సంవత్సరాలలో వాతావరణ విపరీతాల ఫ్రీక్వెన్సీ పెరిగిందని, దాని ఫలితంగా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయోత్పత్తి మరియు ఆహార భద్రతకు ప్రమాదాలు పెరిగాయని మరియు వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడంలో ఐకార్ కృషి చాలా ముఖ్యమైనదని నొక్కి చెప్పారు. డిఏఆర్ఈ అడిషనల్ సెక్రటరీ డఏఫ్ఏ అల్కా నంగియా అరోరా మాట్లాడుతూ.. వర్షపాతంలో కరువులు, వరదలు మరియు అధిక ఇంట్రా-సీజన్ వైవిధ్యాల పరంగా వాతావరణ ప్రమాదం వ్యక్తమవుతుందని అభిప్రాయపడ్డారు. అందువల్ల రిస్క్ – క్లైమాటిక్ మరియు ఇతర రకాల రిస్క్ – పరిశోధకులు మరియు విధాన రూపకర్తలకు కీలక సవాలుగా మిగిలిపోయిందని చెప్పారు.

డిడిజి(ఎన్ఆర్ఎం)ఐకార్ మరియు క్లైమేట్-రెసిస్టెంట్ అగ్రికల్చర్ టెక్నికల్ వర్క్‌షాప్ ఛైర్మన్ డా.ఎస్.కె. చౌదరి మాట్లాడుతూ..జీ20 నాయకత్వ పాత్రను దృష్టిలో ఉంచుకుని ఆహారాన్ని మెరుగుపరచడానికి స్థిరమైన వ్యవసాయం కోసం వాతావరణ తట్టుకునే పద్ధతులను అభివృద్ధి చేయడంలో జీ20 దేశాలు తమను తాము మార్గదర్శకులుగా ఉంచుకోగలవని చెప్పారు. అవగాహన కల్పించడానికి మరియు రైతులు మరియు ఇతర వాటాదారుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి భారతదేశంలోని పలు జిల్లాల్లో వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కోవడానికి స్థాన-నిర్దిష్ట క్లైమేట్ రెసిలెంట్ టెక్నాలజీస్ (సిఆర్‌టిలు) భారతదేశంలో ప్రదర్శించబడుతున్నాయని చెప్పారు. ఈ వర్క్‌షాప్ చర్చలు వ్యవసాయ రంగంపై వాతావరణ మార్పు ప్రభావాలను సమగ్రంగా పరిష్కరించడానికి పరిశోధన మరియు అభివృద్ధి ఎజెండా కోసం రోడ్ మ్యాప్‌ను అందజేస్తాయని మరింత నిర్ధారిస్తుంది. ఐకార్-సిఆర్ఐడిఏ డైరెక్టర్ డాక్టర్ వి.కె.సింగ్ వివిధ దేశాలనుండి వచ్చిన ప్రముఖులు మరియు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

జీ20 ఇండియన్ ప్రెసిడెన్సీ థీమ్ ఒక భూమి, ఒక కుటుంబం మరియు ఒక భవిష్యత్తు. ఇది ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్తును నిర్ధారించడానికి మన మధ్య ఐక్యత మరియు సామరస్య స్ఫూర్తిని జరుపుకుంటుంది. మూడు రోజుల ఈవెంట్ యొక్క రాబోయే సాంకేతిక సెషన్‌లలో వాతావరణాన్ని తట్టుకోగల వ్యవసాయం యొక్క ఉన్నత స్థాయి అధ్యయనాలు మరియు అనుభవాలు, పాలసీ, ఆర్థిక మరియు సంస్థాగత అవసరాలు చర్చించబడతాయి. కార్యక్రమంలో భాగంగా 5 సెప్టెంబర్ 2023న మిల్లెట్స్‌పై పరిశోధన రంగంలో సాధించిన శాస్త్రీయ పురోగతిని ప్రదర్శించడానికి ప్రతినిధులను ఐకార్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) హైదరాబాద్‌కు విహార యాత్రకు తీసుకువెళతారు. మిల్లెట్ రంగంలో తన శాస్త్రీయ పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయడానికి మరియు వారి దేశాలలో ఈ పంటలను అభివృద్ధి చేయడంలో వారికి సహాయపడటానికి ఇతర దేశాలతో సహకరించడానికి భారతదేశం కృషి చేస్తోంది.

తరువాత ప్రతినిధులు 5 సెప్టెంబర్ 2023న హైదరాబాద్‌లోని శిల్పారామానికి పర్యటనకు తీసుకువెళ్లి భారతీయ జానపద కళాకారుల సంగీత సంప్రదాయ నృత్య రూపాలను వర్ణించే ప్రత్యక్ష నృత్య ప్రదర్శనలను తిలకిస్తారు. అనంతరం భారతదేశంలోని సాంప్రదాయ ఉత్పత్తులను మరియు వాటిని హైదరాబాద్‌లోని శిల్పారామం కాంప్లెక్స్‌లో కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా కల్పిస్తారు. 6 సెప్టెంబర్ 2023న ప్రతినిధులను ఐకార్-సిఆర్ఐడిఏ హయత్‌నగర్ రీసెర్చ్ ఫామ్‌కు విహారయాత్రకు తీసుకువెళ్తారు. అక్కడ వారిని పొలాల్లోకి తీసుకెళ్లి, పంటలు మరియు వాటి నిర్వహణ గురించి వివరిస్తారు. జిల్లా యంత్రాంగం సహకారంతో డిపార్ట్‌మెంట్ దగ్గరి సమన్వయంతో ప్రతినిధుల భద్రత మరియు భద్రత కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. సెప్టెంబర్ 6, 7 తేదీల్లో ప్రతినిధులు తమ తమ దేశాలకు బయలుదేరివెళ్తారు.

ఇండియా ఇక భారత్‌గా మారనుందా?

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇండియా ఇక భారత్‌గా మారనుందనే ప్రచారం సాగుతోంది. సెప్టెంబర్ 18 నుంచి ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో నరేంద్ర మోదీ సర్కార్ ఈ ప్రతిపాదనను సభ్యుల ముందుంచనుందని భావిస్తున్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్‌గా మార్చే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని, ఇండియా పేరు మార్చుతూ సభలో తాజా తీర్మానం ఆమోదించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందని సమాచారం.రాష్ట్రపతి భవన్ నుంచి జీ20 ప్రతినిధులకు అధికారిక సమాచారంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాసిఉండటం పేరు మార్పు ప్రతిపాదనకు బలం చేకూరుస్తోంది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఈ లేఖను ట్వీట్ చేస్తూ ఈ వార్త నిజం కావచ్చని రాసుకొచ్చారు.జీ20 డిన్నర్‌కు సంబంధించి రాష్ట్రపతి ప్రతినిధులకు పంపిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ప్రస్తావించారు. ప్రధాని మోదీ చరిత్రను వక్రీకరించడం కొనసాగిస్తున్నారని, ఇండియాను విభజిస్తున్నారని మరో ట్వీట్‌లో జైరాం రమేష్ మండిపడ్డారు.

రక్తదానంతో ప్రాణదానం చేసే అద్భుత అవకాశాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 5: రక్తదానంతో ప్రాణదానం చేసే అద్భుత అవకాశాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలని, అవయవ దానం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటూ సమాజాన్ని చైతన్య పరచాలని లయన్ జిల్లా ఉప గవర్నర్ సింహరాజు కోదండరాములు, పూర్వ జిల్లా గవర్నర్ లయన్. చిదుర సురేష్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, కృష్ణాష్టమి శుభ గడియల్లో సీనియర్ లయన్స్ హనుమాండ్ల రాజిరెడ్డి, జిల్లా గవర్నర్, లయన్ అనంతుల శివప్రసాద్, పూర్వ జిల్లా గవర్నర్‌ల జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మాట్లాడుతూ, అరవై ఏండ్లు దాటినప్పటికీ 57వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన లయన్. కెప్టెన్. డా. బుర్ర మధుసూదన్ రెడ్డిని, ఇతర రక్తదాతలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం రెండు సార్లు అయినా రక్తదానం చేసి ఇతరులను ప్రాణాపాయం నుంచి తప్పించే మహాకార్యంలో భాగస్వాములు కావాలని కోరారు. గత 40 ఏండ్లుగా అధ్యాపకత్వం, 20 ఏండ్ల పాటు యన్‌సిసి కంపెనీ కమాండర్, 5 ఏండ్ల పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా విశిష్ట సేవలు అందించిన మధుసూదన్ రెడ్డి విశ్రాంత జీవితంలో లయనిజమ్‌లో సంఘ సేవకుడిగా, కాలమిస్టుగా, కవిగా, పాఠ్యపుస్తక రచయితగా అమూల్య సేవలు అందిస్తున్నారని పలువురు లయన్స్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్, కరీంనగర్, శాతవాహన, మానేరు క్లబ్బుల పది మంది సభ్యులు రక్తదానం చేశారు. రక్తదాతల్లో లయన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ రాజశేఖర్, లయన్ వారాల జగర్, కార్పొరేటర్ బండి రమణారెడ్డిలతో పాటు పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎస్ కోదండరామ్, లయన్ చిదుర సురేష్‌లతో పాటు ఆర్‌సి లయన్ పెద్ది విద్యాసాగర్, లయన్ డా ఎం ఎల్ ఎన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు కేశవ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, లయన్ సంబుర సుధాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, ఏ లక్ష్మారెడ్డి, ఆర్ కృష్ణ కిషోర్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా.. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల వివరణ

అమరావతి, సెప్టెంబర్ 5: దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల విద్యుత్ డిమాండు విపరీతంగా పెరిగినప్పటికీ రాష్ట్రంలో, గృహ, వ్యవసాయ వినియోగదారులకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రకటించాయి. డిమాండు ? సరఫరా మధ్య స్వల్ప అంతరం ఏర్పడిన సమయాల్లో పారిశ్రామిక రంగానికి స్వల్పంగా విద్యుత్ సరఫరా తగ్గించి గృహ, వ్యవసాయ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డిస్కంలు సోమవారం స్పష్టం చేశాయి. ఆదివారం రాష్ట్రంలో మొత్తం 206.5 మిలియన్ యూనిట్ల నరఫరా జరిగిందని, విద్యుత్ సరఫరాలో ఏవిధమైన అంతరాయాలు కానీ లోడ్ షెడ్డింగ్ కానీ లేదని అధికారులు పేర్కొన్నారు.

సెప్టెంబర్ 1వ తేదీన అప్పుడు రాష్ట్రంలో నెలకొన్న గ్రిడ్ డిమాండ్ ? సరఫరా పరిస్థితులను బట్టి రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి కొద్ది మేర విద్యుత్ సరఫరా తగ్గించి, అది గృహ, వ్యవసాయ రంగాలను ప్రాధాన్యతా రంగాలుగా పరిగణించి అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ సంస్థలు భావించాయని తెలిపారు. దానికి అనుగుణంగా కమిషన్‌కు అభ్యర్థన పంపామని వివరించారు. విద్యుత్ పంపిణీ సంస్థల అభ్యర్థన మేరకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఈనెల2వ తేదీన రాష్ట్రంలో 5వ తేదీ నుంచి పారిశ్రామిక రంగానికి స్వల్పంగా విద్యుత్ వాడకంలో పరిమితులు విధించవచ్చని ఆదేశాలు ఇచ్చారు.

డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్న జిల్లాఎస్పీ

ఖమ్మం, సెప్టెంబర్ 5:(నేటి నిజం ప్రతినిధి): మంగళవారం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజల సమస్యలు/ఫిర్యాదులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 17 మంది భాదితులు తమ సమస్యలు/ఫిర్యాదులను తెలుపుకోవడానికి ఎస్పీని సంప్రదించారు. ఇందులో భూ తగాదాలకు సంభందించి 04,వ్యక్తిగత విషయాలకు సంభందించి 09,సాధారణ సమస్యలు 03,చీటింగ్ కేసులకు సంభందించి 01 ఫిర్యాదు/సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను తెలుసుకోలేని వారు నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ ఫిర్యాదు/సమస్యను తెలుపుకోవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు.

వాహన అమ్మకాల్లో మిశ్రమ పురోగతి- భారీగా పెరిగిన రవాణేతర వాహనాలు

అమరావతి, సెప్టెంబర్ 5:రాష్ట్రంలో వాహన కొనుగోళ్లు జోరందుకున్నాయి. జీవిత పన్ను, ఇతర పన్నుల పెంపుతో ఏడాది తొలి మూడు నెలలు ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగలేదు. కొత్త వార్షిక సంవత్సరం మొదలైన తర్వాత రవాణేతర వాహనాల కొనుగోళ్లు పెరగగా.. జీవిత పన్ను, డీజిల్ రేట్లు, టోల్ బాదుడు వంటి కారణాలతో రవాణా వాహనాల కొనుగోళ్లు మందగించాయి. ఎన్నికల ఏడాది కావడంతో ఇంధన ధరలు తగ్గించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాల కొనుగోళ్లు కూడా పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

గత ఏడాది చివరి రెండు త్రైమాసికాల్లో రకరకాల రకరకాల కారణాలతో వాహనాల కొనుగోళ్లు తగ్గాయి. వాహన కొనుగోళ్లు తగ్గడంతో ఆశించిన స్థాయిలో ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరలేదు. ఇటీవల రోడ్ల అభివృద్ధి, ఇతర కారణాలతో తిరిగి వాహనాల కొనుగోళ్లు పెరిగినట్లు అధికారులు చెపుతున్నారు. గత ఏడాదితో పోల్చితే రవాణేతర వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ద్విచక్ర వాహనాలు, కార్ల సంఖ్య అమ్మకాల్లో పురోగతి సాధించింది. గత ఏడాది ఆర్థిక సంవత్సరం మొదలైన తొలి నాలుగు నెలల్లో లక్షా 85వేల 119 వాహనాల రిజిస్ట్రేషన్లు జరిగాయి.

ఈ ఏడాది ఇదే మొదటి నాలుగు నెలల్లో 7.65శాతం పెరుగుదలతో లక్షా 99వేల 274 వాహనాలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు అధికారులు చెపుతున్నారు. సొంతంగా వినియోగించే కార్లు గత ఏడాది 35,638 రిజిస్ట్రేషన్లు జరగగా, ఈ ఏడాది 37,158 రిజిస్ట్రేషన్లు జరిగాయి. నాలుగు చక్రాల వాహనాల అమ్మకాల్లో ఇది గతేడాదితో పోల్చితే 4.27శాతం పెరిగిందని అధికారులు పేర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో ద్విచక్ర వాహనాల అమ్మకాల శాతం 4.29, కార్ల అమ్మకాల శాతం 4.16శాతంగా పెరుగుదల నమోదైంది.

తగ్గిన రవాణా వాహణాల కొనుగోళ్లు..

రాష్ట్రవ్యాప్తంగా రవాణా వాహనాల కొనుగోళ్లు మందగించినట్లు గణాంకాలు చెపుతున్నాయి. గూడ్సు, ప్రయాణికుల వాహనాల కొనుగోళ్లు మైనస్ గ్రోత్ నమోదు కాగా ఆటోల కొనుగోళ్లు మాత్రం భారీగా పెరిగింది. గత ఏడాది 11,278 గూడ్సు వాహనాల అమ్మకం జరగ్గా, ఈ ఏడాది 20,13శాతం తగ్గి తొమ్మిది వేల ఎనిమిది రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి. గూడ్సు వాహనాలతో పోల్చితే ప్రయాణికుల వాహనాల కొనుగోళ్లు భారీగా తగ్గాయి.గత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో ఐదు వేల 461 ప్రయాణికుల వాహనాల అమ్మకాలు జరగ్గా, ఈ ఏడాది 57.99శాతం తరుగుదలతో 2,294 అమ్మకాలు నమోదయ్యాయి. ఇందుకు రోడ్డు సెస్, త్రైమాసిక పన్నుల్లో పెరుగుదల, డీజిల్ రేట్లు వంటి పలు కారణాలు ఉన్నాయి. ఆటోల కొనుగోళ్లలో భారీ పెరుగుదల నమోదైంది. ప్రయాణ అవసరాలు పెరగడం, ప్రభుత్వ తోడ్పాటు వంటి కారణాలతో ఆటోల అమ్మకాల్లో పెరుగుదల నమోదైనట్లు చెపుతున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, క్యాబ్ యజమానులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తోంది.

ఇదే క్రమంలో ప్రయాణ అవసరాలు కూడా గణనీయంగా పెరిగాయి. పెరుగుతున్న ట్రాఫిక్, ఇతర కారణాలతో పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆటోల పట్ల మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే ఆటోల విక్రయాలు పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 106 ఆటోలు మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఇదే ఈ ఏడాదికి వస్తే 795.28శాతం పెరుగుదలతో 949 ఆటోలు అమ్మకం జరిగినట్లు అధికారిక గణాంకాలు చెపుతున్నాయి.

అమ్మకాలు పెరిగే అవకాశం..

రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ఏడాది కావడంతో ఇప్పటికే ఎల్పీజీ సిలెండర్లపై రూ.200 తగ్గించారు. ఇదే క్రమంలో డీజిల్, పెట్రోల్ రేట్లు కూడా తగ్గంచనున్నారు. మరో వైపు టోల్ బాదుడు కూడా తగ్గే అవకాశం ఉంది. టోల్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ప్రయాణించిన దూరానికే టోల్ రుసుము వసూలు చేసేలా చర్యలు చేపడుతున్నారు.ఇదే జరిగిన పక్షంలో రవాణా వాహనాల అమ్మకాలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. పైగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రహదార్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించింది. అనేక రోడ్లను పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అభివృద్ధి చేశారు. ఇది కూడా వాహనాల కొనుగోళ్లను ప్రోత్సహిస్తుందని చెప్పొచ్చు.

ప్రెసిడెంట్ ఆఫ్ భారత్.. జీ20 ఇన్విటేషన్‌పై వివాదం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జీ20 దేశాల నేతలకు విందు ఇవ్వనున్న నేపథ్యంలో.. ఓ ఇన్విటేషన్ పత్రికపై కొత్తగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్‌అని రాశారు. రాష్ట్రపతి ముర్ము ఇచ్చే ఆ విందు ఆహ్వాన కార్డులో.. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులుగా .. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాయడం వివాదాస్పదం అవుతోంది. జీ20 మీటింగ్‌కు వివిధ దేశాధినేతలు హాజరవుతున్న ఆ వేడుక సమయంలో.. ఇండియాను భారత్‌గా గుర్తిస్తూ ఇన్విటేషన్‌ను ప్రచురించడం సంచలనంగా మారింది. జీ20 దేశాధినేతలతో పాటు ముఖ్యమంత్రులకు సెప్టెంబర్ 9వ తేదీన విందు ఇవ్వనున్నారు.ఓ అధికారిక కార్యక్రమానికి ఇన్విటేషన్‌పై ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాయడం ఇదే తొలిసారి అని అధికారులు చెబుతన్నారు. భారత్ అన్న పదం మన రాజ్యాంగంలో ఉందని అధికారులు తెలిపారు. ఇండియా లేదా భారత్, ఆర్టికల్ 1 ప్రకారం యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా గుర్తిస్తారు. విదేశీ ప్రతినిధులకు అందజేసిన జీ20 బుక్‌లెట్‌లోనూ భారత్ అన్న పదాన్ని వాడారు. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి లాంటిదని, వేల ఏండ్ల నుంచి ఇక్కడ సుసంపన్నమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లితున్నట్లు ఓ

బీసీ జనగర్జన సభను విజయవంతం చేయండి

-బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొల్క వెంకట్ యాదవ్ పిలుపు

-స్థానిక మహాత్మాజ్యోతి రావు పూలె విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేట సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీసీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే బీసీ జన గర్జన సభను విజయవంతం చేయాలనీ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొల్క వెంకట్ యాదవ్, పిలుపు నిచ్చారు. స్థానిక మహాత్మాజ్యోతి రావు పూలె విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొల్క వెంకట్ యాదవ్, ప్రముఖ వైద్యులు పూర రామ్మూర్తి యాదవ్ లు మాట్లాడుతూ బీసీ లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి దేశంలో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ లను ఇప్పటి వరకు అన్ని పార్టీలు రాజ్యాధికారానికి దూరంగా ఉంచారని అన్నారు ఇప్పటికైనా బీసీ లు అందరు ఐక్యత తో రాజ్యాధికారం చేపట్టేవిధంగా చైతన్యం కావాలని అన్నారు అన్ని రాజకీయ పార్టీలు బీసీ లకు 60% రాజకీయ రిజర్వేషన్లు కేటాయించాలని అన్నారు బీసీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగే బీసీ జనగర్జన సభకు బీసీ లు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు ముషం రవికుమార్, బెంజారపు రమేష్, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు గుండాల సందీప్, పేర్ల గిరి, మస్కాపురం ప్రవీణ్, సిద్ధి రాము, సతీష్,జటంగి ఫణి యాదవ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

పార్లమెంటుసభ్యుల సాంస్కృతిక కార్యక్రమం అనే సాంస్కృతికఉత్సవం లో పాలుపంచుకొనేందు కు మరియు ప్రతిభ ను కనబరచేందుకు ఒక చక్కని కార్యక్రమంగా ఉంది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:పార్లమెంటు సభ్యుల సాంస్కృతిక కార్యక్రమం అనేది వేరు వేరు పార్లమెంటరీ నియోజకవర్గాల ప్రజల కు వారి యొక్క ప్రతిభ ను సాంస్కృతిక ఉత్సవం లో పాల్గొని ప్రదర్శించేందుకు ఉద్దేశించిన ఒక చక్కటి కార్యక్రమం అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. దీని లో పాలుపంచుకొన్నవారందరినీ ప్రోత్సహించవలసింది గా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందరికీ విజ్ఞప్తి చేశారు.

"పార్లమెంటు సభ్యుల సాంస్కృతిక కార్యక్రమం అనేది ఒక మంచి కార్యక్రమం గా ఉంది. దీని ద్వారా వేరు వేరు పార్లమెంటరీ నియోజక వర్గాల కు చెందిన వారి కి వారి యొక్క ప్రతిభ ను చాటేందుకు మరియు సాంస్కృతిక ఉత్సవం లో భాగం వంచుకొనేందుకు అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం భాజపా యొక్క పార్లమెంటు సభ్యులు దీనిని నిర్వహించడం లో అమిత ఉత్సాహం తో జత పడుతున్నారు. ఈ వరుస లో నేను సైతం నా యొక్క నియోజకవర్గమైన కాశీ లో ఒక వినమ్రమైనటువంటి ప్రయాస కు నడుం కట్టాను. ఈ ఉత్సవం లో పాలుపంచుకొంటున్న వారందరికీ తప్పక ఉత్సాహాన్ని పెంపు చేయవలసింది గా మీ అందరికీ నేను మనవి చేస్తున్నాను" అని పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ -అవలోకనం, అవకాశాలు అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:పంచాయతీరాజ్ వ్యవస్థ -అవలోకనం, అవకాశాలు అనే అంశంపై హైదరాబాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ (ఐఎఖీఆఖఖీ)లో రెండు రోజుల వర్క్‌షాప్ 2023 సెప్టెంబర్ 4న ప్రారంభమయ్యింది. (ఎన్ఐఆర్డీ-పిఆర్) వికాస్ ఆడిటోరియం లో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో పంచాయతీలు ఎదుర్కొంటున్న సవాళ్లు, సవాళ్ల పరిష్కారానికి అమలు చేయాల్సిన చర్యలను వర్క్‌షాప్ లో చర్చించి, పంచాయతీలను "మార్పు రూపకర్తలు'' లేదా ''మార్పుల ఏజెంట్లు''గా రూపొందించడానికి అనుసరించాల్సిన ప్రణాళికను సిద్ధం చేస్తారు.

సమావేశంలో ప్రసంగించిన పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సునీల్ కుమార్ దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ అభివృద్ధిలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వ్యక్తిగత శ్రద్ధ కనబరిచి పంచాయతీల అభివృద్ధికి కృషి జరగాలని సూచించారు. దీనివల్ల పంచాయతీ రాజ్ వ్యవస్థ సమానంగా లేదా ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా అభివృద్ధి సాధిస్తుందన్నారు. అభివృద్ధి ప్రణాళికలు, పంచాయతీ అభివృద్ధి సూచిక, స్థానికీకరణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించిన అంశాలకు పంచాయతీలు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ సంస్థల కోసం గుర్తించిన తొమ్మిది రంగాలలో ప్రపంచ లక్ష్యాలు సాధించే దిశగా వేగంగా కృషి జరగాల్సి ఉంటుందని శ్రీ సునీల్ కుమార్ అన్నారు.

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎల్ఎస్‌డిజి) స్థానికీకరణ ప్రక్రియలో కేంద్ర మంత్రిత్వ శాఖలు / శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నీతి ఆయోగ్, పంచాయతీ రాజ్ సంస్థలు (పిఆర్ఐలు) సహకారంతో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు అమలు చేస్తుందని శ్రీ సునీల్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి 9 అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని పంచాయతీ అభివృద్ధి సూచిక (పిడిఐ)ని రూపొందించామని ఆయన వివరించారు. ఎల్ఎస్‌డిజిలక్ష్య సాధనలో సాధించిన పురోగతి పిడిఐ ద్వారా తెలుస్తుందన్నారు.

2030 నాటికి ఎస్‌డిజి లక్ష్యాలు చేరుకోవాలని దేశం లక్ష్యంగా నిర్ణయించుకుందని శ్రీ సునీల్ కుమార్ తెలిపారు. పంచాయతీ స్థాయిలో సాధించిన అభివృద్ధి నివేదిక (పిడిఐ) ఆధారంగా లక్ష్య సాధనలో సాధించిన పురోగతి, సాధించాల్సి ఉన్న లక్ష్యాలపై మంత్రిత్వ శాఖ / విభాగాలు అవగాహనకు వచ్చి ప్రణాళిక రూపొందిస్తాయని ఆయన వివరించారు. ఎల్ఎస్‌డిజి ల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన కార్యక్రమాలు, పథకాలు లక్ష్యాల మేరకు అమలు జరిగేలా చూసేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి జరగాలని శ్రీ సునీల్ కుమార్ సూచించారు. రాష్ట్ర స్థాయి మంత్రిత్వ శాఖలు, పంచాయతీరాజ్ సంస్థలు, సంబంధిత వర్గాల సమిష్టిగా పని చేసినప్పుడు మాత్రమే పంచాయతీ అభివృద్ధి సూచిక ద్వారా సాధించిన ప్రగతిని మదింపు వేయడానికి వీలవుతుందని శ్రీ సునీల్ కుమార్ వివరించారు.

గ్రామపంచాయతీ ఆకాంక్షను పరిష్కరించడానికి సమగ్ర, అధిక నాణ్యత గల గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఉఖఆఖ) తయారీలో గ్రామీణ స్థానిక సంస్థలు, సాంప్రదాయ స్థానిక సంస్థల పనితీరు మార్పు కీలకంగా ఉంటుందని శ్రీ సునీల్ కుమార్ అన్నారు.

పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న గ్రాంట్‌లపై పంచాయతీలకు ఇప్పుడు అవగాహన ఉందని పేర్కొన్న శ్రీ సునీల్ కుమార్ ప్రాధాన్య కార్యకలాపాలను గుర్తించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించడానికి కృషి చేయాలని సూచించారు. నీరు, ఆరోగ్యం, పారిశుధ్యం అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రధాన కార్యక్రమాలు, పథకాలు అమలు చేయాలని అన్నారు. టీబీ రహిత గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అమలు జరుగుతున్న కార్యక్రమంలో పంచాయితీలు కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికతో కలిపి గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక అమలు చేయడానికి చర్యలు అమలు జరగాలని శ్రీ సునీల్ కుమార్ సూచించారు. స్వయం సహాయక బృందాల సహకారాన్ని పథకాల అమలులో తీసుకోవాలని ఆయన సూచించారు.

అర్థవంతమైన, జవాబుదారీగా గ్రామసభల నిర్వహణకు, నిధుల సక్రమ వినియోగం, పంచాయితీల స్వంత మూల ఆదాయాలను పెంచడం, ఆవిష్కరణలు ,సాంకేతిక వినియోగం, గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ అంతరాలు తగ్గించడం తదితర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ సునీల్ కుమార్ సూచించారు. పంచాయతీ రాజ్ సంస్థల పరిధిలో అమలు జరుగుతున్న అన్ని కార్యక్రమాలు, పథకాల ద్వారా సమకూరుతున్న నిధులు ఖర్చు చేసే అంశంలో పంచాయితీ - మహిళా స్వయం సహాయక బృందాల సహకారం తీసుకుని మహిళా సాధికారత , ఆదాయ ఉత్పాదక కార్యకలాపాలలో మహిళల ప్రవేయం ఉండేలా చేసేందుకు చర్యలు అమలు జరగాలని ఆయన సూచించారు.

ప్రజాస్వామ్యం వ్యవస్థలో అట్టడుగు స్థాయిలో గ్రామ పంచాయతీలు అన్ని కార్యకలాపాలకు కేంద్ర బిందువులు అని శ్రీ సునీల్ కుమార్ అన్నారు. దేశవ్యాప్తంగా 31.00 లక్షల మంది పంచాయతీలకు ఎన్నికైన ప్రతినిధులు ఉన్నారు, ఇందులో దాదాపు 46% మహిళలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతమైన పరివర్తన మార్పులు తీసుకు రాగలరు అని ఆయన అన్నారు. . గ్రామీణ భారతదేశం పరివర్తన కోసం ప్రధాన పథకాలను పటిష్టంగా సమర్థవంతంగా అమలు చేయడంలో పంచాయతీలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్. జి. నరేంద్ర కుమార్, అదనపు కార్యదర్శి డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్ సమక్షంలో వర్క్‌షాప్ మొదటి రోజు కార్యక్రమాలు శ్రీ సునీల్ కుమార్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వికాస్ ఆనంద్, , పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి. మమతా వర్మ, పురాతన కాలంలో భారత దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ లోకీలక పాత్ర పోషించిన ప్రముకులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్. ఎం. మీనాక్షిసుందరం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి డా. మనబేంద్ర నాథ్ రాయ్, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి,డాక్టర్ విజయానంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (2024 - 2025) తయారీ కోసం పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్ (ఖఖఅ) 2023 ప్రారంభించారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ ప్రాజెక్ట్ ఆధారిత బ్లాక్ పంచాయతీ మరియు జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై నివేదిక సిద్ధం చేసింది. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి సూచిక,జాతీయ శిక్షణా మాడ్యూల్‌ను విడుదల చేశారు. 73వ రాజ్యాంగ సవరణకు 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ రూపొందించిన జర్నల్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ (ఖనీఇఖఖీ)పై ముద్రించిన బ్రోచర్‌ను విడుదల చేశారు.

పంచాయితీ రాజ్‌లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఖనీఇఖఖీ) వివరాలను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జీ. నరేంద్ర కుమార్ వివరించారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడం వల్ల పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. పంచాయితీలపై అవగాహన పెంపొందించి , ప్రజలకు సేవలను మరింత ప్రభావవంతంగా అందించగల సామర్థ్యాలను స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సమకూరుస్తుందని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సహకారంతో పంచాయతీరాజ్ వ్యవస్థ లోని వివిధ రంగాలను పరిశోధించడానికి, పటిష్ట సమాచార వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రస్తుతం ఉన్న 21 కేంద్రాలకు అదనంగా తొమ్మిది కొత్త కేంద్రాలతో పంచాయితీ రాజ్ (ఖనీఇఖఖీ)లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.

జాతీయ వర్క్‌షాప్ లక్ష్యాలను పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రజల ఆకాంక్షలు, అంచనాలు పెరుగుతున్నాయని తెలిపిన డాక్టర్ చంద్రశేఖర్ పంచాయతీలు గ్రామీణ పరివర్తనకు మార్గంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. గ్రామీణ పరివర్తనకు చోదకులుగా ఎదగడానికి పంచాయతీలు సన్నద్ధం కావాలన్నారు. . పంచాయతీలలో ప్రధాన ప్రాంతాల్లో నరికొత్త 'ఎకో-సిస్టమ్' విధానంతో సామర్థ్య పెంపుదలను ఊహించడం అత్యవసరమని మరియు గ్రామ సమగ్ర, సమగ్ర మరియు స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి మారుతున్న పాలనా యంత్రాంగం అవసరాన్ని ఆయన వివరించారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ 2023 సెప్టెంబరు 4 నుండి 5 వరకు ఈ రెండు రోజుల జాతీయ వాటాదారుల సలహా వర్క్‌షాప్‌ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. పంచాయితీలను మార్పు చేసేవారుగా ఎనేబుల్ చేయడానికి ముందుకు వెళ్లే మార్గాన్ని ఉద్దేశించి డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్ తెలిపారు. పంచాయతీల ప్రస్తుత, ఉద్భవిస్తున్న సమస్యల జాబితా నుండి గుర్తించబడిన ఆరు అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి అని ఆయన తెలిపారు.

పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్-2023 రోడ్ ఎహెడ్ గురించి పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వికాస్ ఆనంద్ వివరించారు. పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్ మంత్రం సబ్‌కి యోజన సబ్‌కా వికాస్ అని, పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఖఆఖ) చొరవతో బావిని రూపొందించాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఉఖఆఖ),ప్రాజెక్ట్-ఆధారిత బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఃఖఆఖ) ,జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఆఖఆఖ) ల ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో గుణాత్మక పరివర్తన, స్థిరమైన అభివృద్ధికి లక్ష్యాల సాధన కోసం కృషి జరుగుతుందన్నారు.

జాతీయ వర్క్‌షాప్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ భంజా స్వాగత ప్రసంగం చేశారు. ప్రారంభ కార్యక్రమం తర్వాత ప్రతినిధులు వివిధ అంశాలపై చర్చలు ప్రారంభించారు. . పంచాయతీ రాజ్ వ్యవస్థ సమర్థవంతమైన పనితీరుకు సంబంధించిన 21 సమస్యలు చర్చించడానికి 6 గ్రూపులు, 21 సబ్-గ్రూప్‌లు ఏర్పాటు అయ్యాయి.

దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పంచాయతీ రాజ్ శాఖల కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు డైరెక్టర్లు, జిల్లా పంచాయతీల అధ్యక్షులు,సీ ఈవోలు , బ్లాక్ పంచాయతీ అధ్యక్షులు కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థల అధికారులు వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారు.

పంచాయితీ రాజ్ రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ , ఖఖీఆఅఖఖీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎఎఖం), పంచాయితీ రాజ్ శిక్షణ సంస్థలు, ఐక్యరాజ్య సమితి సంస్థలు, అఖాలు, ఔఖాల సభ్యులు నేషనల్ స్టేక్‌హోల్డర్‌లో సమావేశంలో పాల్గొంటున్నారు. దేశవ్యాప్తంగా పంచాయతీలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ,కార్యనిర్వాహకులు, కీలకమైన వాటాదారులు, నిపుణులు, అట్టడుగు స్థాయిలో పంచాయతీరాజ్ రంగంలో పని చేస్తున్న సంస్థలు ఈ జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ శ్రీ రమిత్ మౌర్య, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శులుగా వ్యవహరిస్తున్న ఆఫీసర్ ట్రైనీలు శ్రీ ఓం ప్రకాష్ గుప్తా, శ్రీమతి పల్లవి వర్మ, శ్రీ శుభాంకర్ బాలా కూడా రెండు రోజుల సమావేశాల్లో పాల్గొంటారు.

మేధోమథన వర్క్‌షాప్‌లో (తి) పంచాయతీ ఎన్నికలు, (తితి) గ్రామసభ స్టాండింగ్ కమిటీలు- వాటి సాధికారత, (తితితి) పంచాయతీల పనితీరు, (తిల) పంచాయతీ ఆర్థిక అంశాలు, స్వంత ఆదాయ వనరులు (ల) నాయకత్వ పాత్ర ఎన్నికైన మహిళా ప్రతినిధుల (లతి) సాక్ష్యం-ఆధారిత ప్రణాళిక రూపకల్పన అంశాలపై చర్చలు నిర్వహిస్తారు. సాధికార పంచాయతీలు, సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర/రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత స్థాయి ప్రణాళిక , జిల్లా, బ్లాక్ , గ్రామ పంచాయతీ స్థాయిలో వివిధ సంబంధిత వర్గాల మధ్య మెరుగైన ప్రణాళిక, సమన్వయం , సమన్వయం కి సంబంధించిన విసూత్న విధానాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

జాతీయ వర్క్‌షాప్‌లో మొదటి రోజు పంచాయతీ ప్రతినిధులు చురుగ్గా, ఉత్సాహంగా పాల్గొన్నారు. నేషనల్ స్టేక్‌హోల్డర్ కన్సల్టేటివ్ వర్క్‌షాప్ 5 సెప్టెంబర్ 2023న గుర్తించబడిన ప్రతి ఇతివృత్తం పై చర్చలు, , పంచాయితీల సామర్థ్యాలు పెంపొందించడానికి ఆలోచనలు, సూచనలు స్వీకరిస్తారు. బహిరంగ సభతో వర్క్‌షాప్ ముగుస్తుంది.

దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ వర్క్ షాప్ ఉపయోగపడుతుందని ప్రతినిధులు తెలిపారు. పంచాయతీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపకల్పంలో కూడా ఈ వర్క్ షాప్ లో జరిగే చర్చలు ఉపయోగపడతాయని నిపుణులు అంటున్నారు.

పంచాయితీల పని తీరుపై జరిగిన చర్చలో పాల్గొన్న నిపుణులు ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు అర్హులైన ప్రజలందరికీ చేరేలా సమర్థంగా,పటిష్టంగా అమలు జరిగేలా చూసేందుకు పంచాయతీలు ప్రణాళిక రూపొందించి స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని నిపుణులు సూచించారు. లక్ష్యాల సాధన కోసం అవసరమైన మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ఇటువంటి వర్క్ షాప్ లు ఉపయోగపడతాయని నిపుణులు తెలిపారు.

తొలి వైద్యులుగా సమాజ ప్రగతిలో మంగలి వారి పాత్ర వెలకట్టలేనిది

-తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవాసంఘం దశాబ్ది ఉత్సవాలలో డాక్టర్ వకుళాభరణం

హైదరాబాద్, సెప్టెంబర్ 5:సమాజ ప్రగతిలో తొలి ఆయుర్వేద వైద్యులుగా,మంగళ వాయిద్యకారులుగా ,క్షురక వృత్తి దారులుగా సమున్నతంగా సేవలు అందించిన మంగళ్ల / నాయీ బ్రాహ్మణులకు ఈ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పేర్కొన్నారు. ఆధునిక వైద్యం,సాంకేతికత అందుబాటులో లేని రోజులలో అనేక మొండి వ్యాధులకు చికిత్సలు అందించిన, గర్భిణులకు పురుడు పోసిన,మంగళ వాయిద్యాలతో సైతం రోగ నివారణ చేసిన తొలి తరం వైద్యులు, శాస్త్రవేత్తలు, సౌందర్య నిపుణులు నాయీ బ్రాహ్మణులే అని ఆయన గుర్తు చేశారు.మంగళవారం నాడు స్థానిక కొత్తపేట లో గల బాబూ జగజ్జీవనరాం భవనం లో తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం దశాబ్ది ఉత్సవ నాయీబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకిషన్,ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాసులు వ్యవహరించారు.ముఖ్య ,ఆత్మీయ అతిథులుగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు,ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రసంగిస్తూ---అన్ని వర్గాలను వివిధ సంక్షేమ పథకాలు అమలు ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా గొప్పగా చేయూత నందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కె దక్కుతుందని ఆయన అన్నారు.వృత్తిదారులను ఫించన్ల ద్వారా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు .డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ ..సెలూన్లకు ఉచితంగా250యూనిట్ల విద్యుత్తు, బిసి బంధు పథకం తో ఒక లక్ష రూ ఆర్థిక చేయూతనందించింది బారాసా ప్రభుత్వమే.

వృత్తులు, వృత్తిదారులను అపారంగా గౌరవించింది కేసీఆర్ ప్రభుత్వమే.అని అన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం లో ఆత్మగౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ దుగ్యాల అశోక్ కుమార్, రజక సంఘం నాయకుడు సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు అంజలి,ప్రతినిధులు అనిత,సుష్మ, గ్రేటర్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, గ్రేటర్ కార్యదర్శి విక్రమ్, ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్ ,ప్రతినిధులు అంజయ్య,వెంకటేష్, నరసింహ,ఆర్ వినోద్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయీబ్రాహ్మణ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేషన్‌లో కందిపప్పు పంపిణీకి ఏర్పాట్లు.. మార్కెట్‌లో మండుతున్న ధరలు

అమరావతి, సెప్టెంబర్ 5:మార్కెట్‌లో కందిపప్పు ధర అనూహ్యంగా పెరిగింది. హోల్‌సేల్‌లో రూ.170 ఉంటే రిటైల్ మార్కెట్‌లో రూ.180 వరకు ధర పలుకుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే డబుల్ సెంచరీని తాకింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.100కు విక్రయించిన కందిపప్పు ధరలకు ఏప్రిల్ నుంచి రెక్కలొచ్చాయి. ఆ నెల్లో రూ.110, జూన్‌లో రూ.130కు విక్రయించగా తాజాగా దీని ధర రూ.170 పైనే పలుకుతోంది. దీంతో పేద మధ్యతరగతి వర్గాల వంటింట్లో పప్పులు కడని పరిస్థితి దాపురించింది.

దీన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ ద్వారా వచ్చే నెల నుంచి కందిపప్పు పంపిణీ చేసే విధంగా చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో 1.47 లక్షల రైస్ కార్డుదారులు ఉండగా ప్రతి నెలా సగటున 5,500 టన్నుల కందిపప్పు అవసరం అవుతోంది. అక్టోబర్ నుంచి సబ్సిడీపై కందిపప్పును అందించే విధం గా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర అవసరాల కోసం 50 వేల టన్నుల కందిపప్పు నిల్వలను కేటాయించాలని కేంద్రాన్ని కోరింది.

రాష్ట్రంలోని రైతుల నుంచి నేరుగా కందులను కొనుగోలు చేసి మిల్లింగ్ అనంతరం పీడీఎస్ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మన రాష్ట్రంలోపండే చిరుధాన్యాలు , కందులు స్థానికంగానే కొనుగోలు చేసి రైతులకు సంపూర్ణ మద్దతు ధర అందించి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇటీవల కందిపప్పు దిగుమతులకు సంబంధించి కేంద్రం కర్ణాటక గోడౌన్‌లను కేటాయించింది. అయితే ఆ కందుల్లో పుచ్చు, నాసిరకం ఎక్కువ ఉందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని తీసుకోవడానికి నిరాకరించింది. ఇదే విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి వేరేచోట గోడౌన్‌లు కేటాయించాలని కోరింది. అయితే ఈ ఏడాది కందుల పంట దిగుబడి తక్కువగా ఉన్నందున వాటికి బదులు శనగలు ఇస్తామని కేంద్రం చె?ప్పగా ఆ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది.

రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల అవసరాల దృష్ట్యా కందులు కావాల్సిందేనని పట్టుబట్టింది. దీంతో దిగి వచ్చిన కేంద్రం ఈ నెలాఖరుకు పంపుతామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చే నెల నుంచి కంద

ఏ దేశానికైనా గురువులు వెలకట్టలేని ఆస్తులు

–ఆచరణాత్మకమైన విద్య నేటి సమాజానికి దోహదం: లిల్లీ మేరి

సిద్దిపేట సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆధునిక ప్రపంచం విసురుతున్న సవాళ్లకు దీటుగా విద్యార్థులను సన్నతం చేయాలంటే అన్ని విషయాలపై సదవగాహన ఉన్న, పరిపూర్ణ గురువు కావాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి అన్నారు. నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జరిగిన వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ దేశ సర్వతోముఖ వికాసమైన, యువతరం మీదే ఆధారపడి ఉంటుందని, దారి దీపాలుగా మారి యువతరాన్ని చేయి పట్టుకుని సరైన తోవలో నడిపించే గురువులు, ఏ దేశానికైనా వెలకట్టలేని ఆస్తి అని లిల్లీ మేరి అన్నారు. సమస్య పరిష్కారము, భావవ్యక్తీకరణ, సమన్వయ సాధన, సృజనాత్మకత వంటి కొత్త తరం నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పించాలని లిల్లీ మేరి కోరారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం సంస్థలు తమ అవసరాలకు తగిన నైపుణ్యాలు గల యువత దొరకటం లేదని వాపోతున్నట్లు, మిగిలిన 60 శాతం సంస్థలు కొత్త తరహా ఉద్యోగాలకు తగిన సన్నదత యువతలో కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు "మెకిన్సే" నివేదిక వెల్లడించిందని, 21వ శతాబ్ది అవసరాలకు కనుగుణంగా ఉపాధ్యాయుల పాత్రలు, బాధ్యతలు పరిణతి చెందాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్న వాస్తవాలని ప్రిన్సిపాల్ లిల్లీ మేరి అన్నారు. మారుతున్న అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు ఉన్న యువత కనుచూపుమేరలో కనిపించకపోవడమే సంక్షోభానికి కారణమని, ఉపాధికి నైపుణ్యాలకు మధ్య విస్తరిస్తున్న ఈ అగాధాన్ని పూడ్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని ప్రిన్సిపల్ లిల్లీ మేరి అన్నారు. ఆచరణాత్మక విద్య నేటి ప్రాథమిక అవసరమని ఆమె తెలిపారు. విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించాల్సిన బాధ్యత గురువులపై ఉందని, కుర్చీలకు మాత్రమే పరిమితమై, పుస్తకాల్లోని విషయాలను బట్టి కొట్టించే పద్ధతులను టీచర్లు ఇక స్వస్తిపలకాలని, ఒకే సమస్యకు అనేక పరిష్కారాలు అన్వేషించగల సామర్థ్యం యువతకు అలవాడాలంటే విద్యార్థులలో విమర్శనాత్మక విశ్లేషణాత్మక దృక్పథం పెంపొందించాలని శ్రీమతి లిల్లీ మేరి అన్నారు. ఈ కార్యక్రమమునకు సహాయ ఆచార్యులు కమల, ఉమామహేశ్వరి, లెక్చరర్స్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

– స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

ఖమ్మం, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహిరారు. తొలుత భారత తొలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ఘనంగా నివాళి అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు వివిధ తరగతుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి చిన్నారులకు పాఠాలు బోధించారు. డీ ఈ ఓగా, హెడ్మాస్టర్ గా, ఉపాధ్యాయులుగా,

పీఈటీగా, స్కూల్ సబ్ స్టాఫ్ గా విద్యార్థులు చక్కగా బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యత వివరాలు తెలుసుకోవడానికి స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. గురువు సమాజానికి నిత్యం దిక్సూచిగా దోహదపడుతున్నారన్నారు. ఉపాధ్యాయుల ద్వారానే శిష్యులు ఉన్నతంగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములౌవుతున్నారని పేర్కొన్నారు. స్వయంపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాబోయే కాలం లో అవసరాల ను తీర్చగలిగేది గాను మలచడం కోసం 'జాతీయ విద్య విధానం 2020' ని రూపొందించడమైంది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:జాతీయ విద్య విధానాన్ని గురించి కేంద్ర విద్య శాఖ మంత్రి వ్రాసిన ఒక వ్యాసాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శేర్ చేశారు.

కేంద్ర మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్ మాధ్యం లో పొందుపరచిన ఒక పోస్టు కు ప్రధాన మంత్రి ప్రతిస్పందిస్తూ 'భారతదేశం లో విద్య ను సమాజం లోని అన్ని వర్గాల ను కలుపుకొని పోయేదిగాను, పరిపూర్ణమైనటువంటిది గాను, మూలాల ను అంటిపెట్టుకొన్నది గాను మరియు రాబోయే కాలం లో అవసరాల ను తీర్చగలిగేది గాను మలచడం కోసం 'జాతీయ విద్య విధానం 2020' ని ఏ విధం గా సమగ్రమైంది గా తీర్చిదిద్దడం జరిగిందో కేంద్ర విద్య శాఖ మంత్రి శ్రీ ఏటజూతీజీటష్ట్రజీనిఎతీజూ గారు వ్రాశారు.. ఆ వ్యాసాన్ని చదువగలరు." అని ఎక్స్ మాధ్యం లో ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల దినం నాడు ఉపాధ్యాయుల కు వందనాన్ని ఆచరించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క జయంతి సందర్భం లో ఆయన కు శ్రద్ధాంజలి ని ఘటించారు

భవిష్యత్తు ను నిర్మించడం లో మరియు కలల కు ప్రేరణ ను ఇవ్వడం లో గురువు లు చాటుకొంటున్న అచంచలమైనటువంటి సమర్పణ భావాని కి మరియు వారు ప్రసరింపచేస్తున్నటువంటి మహా ప్రభావాని కి గాను గురువుల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉపాధ్యాయ దినం సందర్భం లో నమస్కరించారు.

డాక్టర్ సర్వపల్లి రాధాకృష్ణన్ యొక్క జయంతి సందర్భం లో శ్రీ నరేంద్ర మోదీ ఆయన కు శ్రద్ధాంజలి ని ఘటించారు.

ప్రధాన మంత్రి నిన్నటి రోజు న ఉపాధ్యాయుల తో తాను భేటీ అయినప్పటి ముఖ్యాంశాల ను కూడా తెలియజేశారు.

'చీ' మాధ్యం లో ప్రధాన మంత్రి ఒక పోస్ట్ ను పెడుతూ, అందులో –

"గురువులు మన భవిష్యత్తు ను నిర్మించడం లో మరియు మన కలల కు ప్రేరణ ను ఇవ్వడం లో ఒక ముఖ్య పాత్ర ను పోషిస్తారు. చువజీఇష్ట్రవతీబఆజీఎ నాడు, మనం వారి యొక్క అచంచలమైన సమర్పణ భావానికి మరియు వారు ప్రసరించే మహా ప్రభావాని కిగాను వారి కి నమస్కరించుదాం. డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ జయంతి సందర్భం లో ఆయనన కు ఇదే నా శ్రద్ధాంజలి.

కనకదుర్గమ్మకు కానుల వర్షం.. వివిధ రూపాల్లో మూడున్నర కోట్ల రూపాయల ఆదాయం

అమరావతి, సెప్టెంబర్ 5:విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మ వారికి కానుల వర్షం కురిసింది.

అమ్మవారి ప్రసనానికి వచ్చే భక్తులు నిత్యం నిర్వహించే పలు సేవలతో పాటు, దర్శనం టికెట్లు ద్వారా, పెద్ద ఎత్తున భక్తులు సమర్పించే విరాళాలకు తోడు హుండీల రూపంలో అమ్మవారికి ఆదాయం సమకూరింది. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ ఆధ్వర్యంలో అధికారులు కుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

దేవస్థానములో 19 రోజుల హుండీ లెక్కింపు ద్వారా అమ్మవారి ఆలయానికి సుమారు మూడున్నర కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. ఇందులో బంగారం 800 గ్రాములు, వెండి 6 కేజీల 600 గ్రాములు ఉండగా పెద్ద ఎత్తున విదేశీ కరెన్సీ ని కూడా భక్తులు సమర్పించారు.

విదేశీ కరెన్సీ కి సంబంధించి యూఎస్ఏ 715 డాలర్లు, కెనడా 210 డాలర్లు, ఆస్ట్రేలియా 225 డాలర్లు, సింగపూర్ 120 డాలర్లు, చైనా 1000 యువాన్లు, ఇంగ్లాండ్ 10 పౌండ్లు మలేషియా 23 రింగిట్లు, ఉమెన్ 2.5 రియల్, కత్వార్ 142 రియల్, స్వీడన్ 120 క్రోనార్, యూఏఈ 285 డిన్నర్స్, కువైట్ 1.75 దినార్లు, సౌదీ 1 రియల్ రూపంలో అమ్మవారి ఆలయానికి ఆదాయం సమకూరింది.

అలాగే ఆన్లైన్ హుండీ ద్వారా రూ 1, 07,275/– రూపాయల నగదును విరాళంగా భక్తులు అమ్మవారికి చెల్లించుకున్నారు.

దేశంలో మోడీ ఓడితేనే, చీకటి రాజ్యం పోతుంది- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

అమరావతి, సెప్టెంబర్ 5:రాష్ట్రంలో సామాన్యుడికి 500 రూపాయల నుండి 800 రూపాయల వరకు విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని, రాబోయే రోజులలో మరో విద్యుత్ పోరాటం కొనసాగుతుందని సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేవల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు, స్థానిక సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ధర్నా జరిగింది. సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ ప్రజా ధర్నాకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరుతూ సిపిఎం శ్రేణులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారని అన్నారు.

తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోనని నమ్మబలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రజలపై అనేక భారాలు వేశారని ఆయన విమర్శించారు.

ట్రూ అప్ చార్జీల పేరుతో సామాన్యుడి నడ్డి విరిచేందుకు ప్రజలపై విద్యుత్ బారాలు వేయడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా స్మార్ట్ మీటర్ల పేరుతో అదపు భారాలు వేసి, ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాకుండా 7000 రూపాయలు అయ్యే స్మార్ట్ మీటర్ వ్యవసాయ మోటార్లకు 24 వేల రూపాయలు, సామాన్య ప్రజల ఇంటికి 32 వేల రూపాయలు వసూలు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు, మైక్రో ఫైనాన్స్ బాధితులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకున్నారని, రానున్న రోజులలో విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురిస్తుందని ఆయన మండిపడ్డారు.

ఆనాడు బషీరాబాగ్ లో విద్యుత్ పోరాటం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని, విద్యుత్తు బిల్లులు పెంచబోమని చెప్పారని అన్నారు. కానీ నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనుతూచా తప్పకుండా పాటించడమే కాక, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టేందుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. దీనివలన రైతాంగం పూర్తిగా నష్టపోతుందని వ్యవసాయరంగం దెబ్బతింటుందని ఆయన అన్నారు. 25 పైసలకు ఒక యూనిట్ ఉత్పత్తి అయ్యే విద్యుత్తును రెండు రూపాయల 40 పైసలకు ప్రవేట్ గా కొనుగోలు చేయటం దారుణమన్నారు. ఒక యూనిట్ విద్యుత్తు రూపాయికి ప్రజలకు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

అదేవిధంగా రాష్ట్రంలో రాజధాని విషయం తేల్చకుండా, మూడు రాజధానుల పేరుతో రాజకీయం చేయడం తగదని ఆయన హెచ్చరించారు. ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో రాజధానిలో రాజకీయ క్రీడ లో సామాన్య ప్రజలను బలి చేయొద్దని ఆయన అన్నారు. దేశంలో పార్లమెంట్ వ్యవస్థను తీసివేసి, అధ్యక్ష తరహా పరిపాలన తీసుకొచ్చేందుకు మతోన్మాద బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో మోడీ రాజ్యం పోతేనే చీకటి రాజ్యం పోతుందని, సమానత్వ రాజ్యం కావాలని సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో దేశంలో మతోన్మాద బిజెపిని గద్దిరించి, రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం నేర్పాలని ఆయన అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 20 వేల పైబడి ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు.

పిడబ్ల్యుడి కట్టల మీద, ఫారెస్ట్ ప్రాంతాలలో, రాజధాని ప్రాంతాలలో ఇల్లు వేసుకుని జీవించే పేదలకు ఉన్నచోటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని రామారావు అన్నారు. అనంతరం తాడేపల్లి మండలంలో ని వివిధ గ్రామాలలో, తాడేవల్లి పట్టణ ప్రాంతంలో ఉన్నచోటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాడేపల్లి మండల డిప్యూటీ తాసిల్దార్ కు వివిధ గ్రామాల సిపిఎం నాయకులు వినతి పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు భాస్కరయ్య, సూర్యారావు, సిపిఎం రాజధాని కార్యదర్శి మెరుగు మాల రవి, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, వేముల దుర్గారావు, సిపిఎం మండల నాయకులుకాట్రగడ్డ శివరామకృష్ణయ్య, కాజా వెంకటేశ్వరరావు, పల్లె కృష్ణ,కాట్రగడ్డ శివన్నారాయణ,బొప్పన గోపాలరావు, కే జేమ్స్,సిపిఎం పట్టణ నాయకులు కొట్టే కరుణాకర రావు, సోలా ముత్యాలరావు, దొంతి రెడ్డి విజయభాస్కర రెడ్డి, అడ్డగట్ల శౌరి భర్తలోవ్, రాజధాని సిపిఎం నాయకులు ఈమని రామారావు, ఎస్.కె ఎర్ర ఫీర్, వల్లభాపురం వెంకటేశ్వరరావు. బి శివారెడ్డి,,ఐద్వా నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, పి గిరిజ, ఉష,తదితరులు పాల్గొన్నారు.

కూచుకుల్ల , నాగంలను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు- బిఆర్ ఎస్ నేతల సెటైర్లు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 4:నియోజకవర్గ ప్రజలు కూచుకుల్లను ఆరుసార్లు, నాగంను రెండుసార్లు తిరస్కరించినా ఇప్పటికీ సోయి రావడం లేదని బిఆర్ఎస్ నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి బైకాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. పదవుల కోసం ఒకరు , ఉనికి కోసం ఒకరు నీచ రాజకీయం చేస్తూ ప్రజలను ఇబ్బంది చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 6 బుధవారం తాడూరు మండలం నుంచి మర్రి 10 సంవత్సరాల ప్రజాప్రస్థానం రెండవ విడత యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్ జడ్పిటిసి శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యరా రమేష్ తదితరులు పాల్గొన్నారు

సిఎం కేసీఆర్, మంత్రి పువ్వాడకు క్షీరాభిషేకం

ఖమ్మం, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మున్నేరు వరద ఉధృతి శాశ్వత పరిష్కారం చూపించిన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు ఖమ్మం మున్నేరుకు ఇరువైపులా ఆర్సీసీ వాల్ నిర్మాణ కోసం సిఎం కేసీఆర్ రూ.690 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఖమ్మం త్రీ టౌన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి వద్ద సీఎం కేసీఆర్ కి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మున్నేరు ఘటనను స్వయంగా చూసి చలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు మున్నేరుకు ఇరు వైపులా ఆర్.సి.సి వాల్ నిర్మాణ కోసం ప్రభుత్వం రూ.690 కోట్ల రూపాయిల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు త్రీ టౌన్ ను అద్భుతంగా అభివృద్ధి చేసి రూ.180 కోట్లతో మున్నేరుపై కేబుల్ బ్రిడ్జిను మంజూరు చేయడం ఖమ్మం కే అభివృద్ధి ఐకాన్ గా నిలువనుంది అని ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు త్రీ టౌన్ ను వెనుకబడిన ప్రాంతంగా చూసేవారు అని, కానీ నేడు త్రీ టౌన్ విలువైన ప్రాంతంగా మార్చి వన్నె తెచ్చిన మంత్రి పువ్వాడకు ధన్యవాదా లు తెలిపారు. జై పువ్వాడ..జై జై పువ్వాడ..అంటు నినాదాలతో హోరెత్తించారు. 75ఏళ్లుగా ఇక్కడ సమస్యను ఇప్పటి వరకు ఏ నాయకుడు పట్టించుకున్న పాపానపోలేదని కానీ మా కష్టాలు చూసిన మంత్రి పువ్వాడ స్పందిం చినందుకు వారికి మా జీవితాంతం రుణపడి ఉంటామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాటేటి అరుణ, పసుమర్తి రాంమో హన్, మాజీ కార్పొరేటర్ లు తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, పాలడుగు పాపారావు, ్రద్రం, మాటేటి కిరణ్, జాని, మల్లే శం, నాయ కులు కన్నం ప్రన్న కృష్ణ, యాదగిరి, సైదులు,త్రీటౌన్ ప్రాంత రుద్రగాని ఉపేందర్, తోట వీరబ స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

దేశం పేరు మార్చే హక్కు ఎవరికీ లేదు: శరద్ పవార్

ముంబై సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేంద్ర ప్రభుత్వం త్వరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సిద్ధమైన వేళ.. ఇండియా పేరును భారత్‌గా మారుస్తారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. పేరు మార్పుపై ఇప్పటికే పలువురు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ అంశంపై రాజకీయ కురువృద్ధుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ తాజాగా స్పందించారు. దేశం పేరు మార్చే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో మీడియా సమావేశంలో పాల్గొన్న పవార్‌ను 'రాజ్యాంగంలో భారతదేశం పేరు మార్చబడుతుందా..?' అని విలేకరులు ప్రశ్నించారు. ఇందుకు ఆయన స్పందిస్తూ.. 'దానిపై నాకు ఎలాంటి సమాచారం లేదు' అంటూ బదులిచ్చారు. 'దేశానికి సంబంధించిన పేరుపై అధికార పార్టీ ఎందుకు అంత కలవరపడుతోందో నాకు అర్థం కావడం లేదు. దేశం పేరు మార్చే హక్కు ఎవరికీ లేదు. ఎవరూ పేరు మార్చలేరు' అని అన్నారు. భారత కూటమికి చెందిన అన్ని పార్టీల అధినేతల సమావేశం బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరగబోతోందని తెలిపారు. ఈ సమావేశంలో దేశం పేరు మార్పుపై చర్చ ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం త్వరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సిద్ధమైన వేళ.. ఇండియా పేరును భారత్‌గా మారుస్తారన్న ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో నరేంద్ర మోదీ సర్కార్ ఇండియా పేరును మార్చే ప్రతిపాదనను సభ్యుల ముందుంచనుందని తెలుస్తోంది. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్ గా మార్చే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని.. ఇండియా పేరు మార్చుతూ సభలో తాజా తీర్మానం ఆమోదించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రపతి భవన్ నుంచి జీ20 ప్రతినిధులకు అధికారిక సమాచారంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాసిఉండటం పేరు మార్పు ప్రతిపాదనకు బలం చేకూరుస్తోంది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఈ లేఖను ట్వీట్ చేస్తూ ఈ వార్త నిజం కావచ్చని రాసుకొచ్చారు. దీంతో ఈ అంశం కాస్తా తీవ్ర చర్చనీయాంశమైంది.

ఈ నెల 15 న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్

టెట్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలి

మెదక్, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలలో TET (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) ను అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖ ల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ తేదీ 15-09-2023 నాడు ఉదయం 9 :30 నుండి 12:00 గంటల వరకు పేపర్-1 , మధ్యాన్నం 2:30 నుండి 5:00 వరకు పేపర్ -2 పరీక్ష ఉంటుందని , పేపర్-121 కేంద్రాలలోను , పేపర్ -2 16 కేంద్రాలలోను ఉంటుందని తెలిపారు . ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం, పరీక్షా కెంట్రాల వద్ద వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని,పరీక్షా కేంద్రాల రూట్లలో ఉదయం ,సాయంత్రం అదనపు బస్సులు నడపాలని ఆర్ టి సి అధికారులను ఆదేశించారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు , అదనపు శాఖ మహేందర్ , జిల్లా రవాణాశాఖాధికారి రిచర్డ్ మిర్స్, ఆఐూ రాధాకృష్ణ, ఆూ సాయిలు , ఖీఖీ ఖఖీ రమేష్ , జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబందాలు అధికారి మెదక్ చే జారీ చేయబడింది.

ఆత్మీయం పుస్తకావిష్కరణ సభ

ఛేజ్... అబాబీలు

బషీర్ గర్తపురి

తేది 10-09-2023 ఆదివారం ఉ॥ 10 గం॥లకు

వేదిక: జె.ఐ.హెచ్ సిటి ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్(ఎ/సి) 1వ లైను, అహ్మద్‌నగర్, గుంటూరు.

ఆహ్వాన పలుకులు: సుబ్హాం ఖాదర్ బాషా, కవి, మురనం కన్వీనర్

అధ్యక్షత: షేక్ కరీముల్లా, కవి, అబాబీలు అధ్యక్షుడు

ముఖ్య అతిథి: కె.యస్. లక్ష్మణరావు, శాసన మండలి సభ్యులు

విశిష్ట అతిథి: దివికుమార్, జన సాహితి అధ్యక్షులు, అయోధ్యలో రావణకాష్ఠం రచయిత

ఆత్మీయ అతిథి: కలిమి శ్రీ, ప్రధాన కార్యదర్శి, నవ్యాంధ్ర రచయితల సంఘం, మల్లెతీగ ఎడిటర్

వక్తలు

ముహమ్మద్ జాహిద్, జె.ఐ.హెచ్., రాష్ట్ర షూరా కమిటి మెంబర్

శ్రీమతి బతూల్, కవయిత్రి

నబీ కరీం ఖాన్, కవి

పి. రసూల్ ఖాన్, కవి

అబ్దుల్ హకీం, కవి, మురసం కన్వీనర్

కవి పలుకులు: బషీర్ గర్తపురి, పుస్తక కర్త

ముగింపు పలుకులు: దారివేముల అనిల్ కుమార్, కవి



ముస్లిం రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్.

ఘనంగా గురుపూజోత్సవం

-120 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
-ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన అతిథులు
-సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..... జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి
-ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులకు గుర్తింపు.... రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 05(నేటి నిజం ప్రతినిధి): సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అజ్ఞానమనే చీకటిని పారదోలి జ్ఞానాన్ని ప్రసాదించేది గురువులని జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుశ్రీ మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞాన జ్యోతిని ప్రసాదించి విజ్ఞానం వైపు నడిపించేది గురువులన్నారు. ఉపాధ్యాయులు వేలాదిమంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే మరో బ్రహ్మలని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు కార్పొరేట్ కు దీటుగా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారన్నారు. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఒక్క ఉపాధ్యాయుడు వేలాది మంది విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతాడ ని, ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దే గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా మంజుశ్రీ, చింతా ప్రభాకర్ లు ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలందించిన 120 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జడ్పీ చైర్ పర్సన్, చింతా ప్రభాకర్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మేమంటో, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి, సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, ప్రభు గౌడ్, డిఆర్ఓ నగేష్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ అవార్డు గ్రహీతలు, విద్యాశాఖ అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం

-హాస్టల్స్ మొదటి అంతస్తులోకి వచ్చి చేరిన వరద నీరు

మేడ్చల్ మల్కాజ్‌గిరి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొట్టాయి. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ నీట మునిగింది. ఇంజినీరింగ్ విద్యార్థులు ఉంటున్న ప్రయివేటు హాస్టల్స్ మొదటి అంతస్తులోకి వరద నీరు వచ్చి చేరింది. సుమారు 15 అపార్ట్ మెంట్లలో ఇదే పరిస్థితి నెలకొంది. వరద నీరు హాస్టల్స్‌లోకి చేరడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. విద్యార్థులను పొల్లెయిన్ల సాయంతో బయటకు తరలించారు.ఇక కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ధరణి నగర్ కాలనీ రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన ఉన్న పరికి చెరువు నుంచి సమీప ప్రాంతాలకు భారీగా నురగ వస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏ ఒక్క ప్రాణ నష్టం జరగరాదు

- అప్రమత్తత, ముందు జాగ్రత్త తో ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, సెప్టెంబర్ 05(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి హరీష్ రావు గారి ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో జిల్లాలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు తదితర విషయాలపై జిల్లా అధికారులు, డివిజనల్, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో కావాల్సిన వర్షపాతం కన్నా ఎక్కువ వర్షం పడిందన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా వారిని సంరక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాటు చేసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ట్యాంక్ లన్నింటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలించాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్స్, కల్వర్ట్స్, కాజ్వేస్ అలుగు పారుతున్నవాటిని మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు గ్రామపంచాయతీ ప్రతినిధులు, కార్యదర్శితో కలిసి సంయుక్తంగా పరిశీలించి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ట్యాంకుల ను పరిశీలించి నివేదిక ఇవ్వాలని, అదేవిధంగా సమస్యాత్మకమైన వాటిని గుర్తించి వాటి వివరాలు, తీసుకున్న చర్యల నివేదికను ఇవ్వాలని, రిజర్వాయర్స్ కు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని నీటిపారుదల శాఖ ఎస్. ఈ.కి సూచించారు. పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ లలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ వారి సిబ్బంది లో లైన్ ఏరియాలను గుర్తించి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ కాలనీలో కూడా ఎక్కడా నీరు నిల్వ ఉండకూడదన్నారు.

గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని స్పష్టంచేశారు .మురుగు కాలువలలో నీరు నిలవకుండా చూడాలని, నానిన గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి టాంటాం వేసి వారు సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాలతో జిల్లాలో ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలతో పాక్షికంగా, పూర్తిగా డామేజ్ అయిన ఇండ్ల వివరాల నివేదికను ఇవ్వాలని, వారంలోగా వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని అందజేసెలా చర్యలు తీసుకోవాలన్నారు. విరిగిన పోల్స్ ,తెగిన లైన్స్ ,కరంట్ స్తంభాల వద్ద , కరంట్ తీగల కింద, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉండకూడదని, అదే విదంగా బావులు వద్ద తడిసిన చేతులతో స్టాటర్ డబ్బాలు కానీ, మోటార్ సర్వీస్ వైర్ సరిచేయుట లాంటివి ప్రమాదకరమని రైతులను చైతన్య పరచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రోడ్లు, కల్వర్టుల పరిస్థితులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అన్ని పిహెచ్సిలు, సబ్ సెంటర్లు, ఆశాలు, ఏ ఎన్ ఎం ల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని,108 అంబులెన్స్ వాహనాలను ప్రాధాన్యత పరంగా ఆయా సెంటర్లలో అందుబాటులో ఉంచాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. జిల్లా మండల కేంద్రాల్లో ఆయా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.

జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లే వారిని వెళ్ళవద్దని హెచ్చరించాలని, అదేవిధంగా గొర్రెలు, మేకలు, పశువులను బయటకు తీసుకువెళ్లవద్దని సూచించాలని ఆయా అధికారులకు ఆదేశించారు. రోడ్లపై నుండి నీటి ప్రవాహం వెళ్తున్న చోట దారి మూసివేసి, ప్రమాద హెచ్చరిక బోర్డ్ ను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి ఏ లాంటి నష్టం జరగకుండా చూడాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, పోలీస్, వ్యవసాయ, పంచాయితీ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల మరియు డివిజనల్ స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, డిఎల్పిఓ లు, ఎంపీ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర అన్వేషణలో అద్భుతాల ఆవిష్కరణ.. సిద్ధిపేటలో ప్రాచీన చరిత్ర అనవాళ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: పురావస్తు పరిశోధనలు తెలంగాణ చరిత్రను సుసంపన్నం చేస్తున్నాయి. శతాబ్దాలపాటు విస్మయానికి గురైన తెలంగాణలోని చిటికెడు మట్టిలో గంపల కొలది దాగి ఉన్న చరిత్ర వెలుగులోకి వస్తోంది. అనేక ప్రాంతాల్లో సింధులోయ నాగరికతకు సమాంతరంగా అభివృద్ధి సాధించిన ఆనవాల్లు లభిస్తుండగా తెలంగాణ మారుమూల గ్రామాల్లో వేలాది సంవత్సరాల క్రితం సంఘాలు ఏర్పర్చుకుని జీవించిన తొలిమానవుల ఉనికి వెల్లడవుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో వేలాది సంవత్సరాల క్రితమే ఆదిమానవుడి నివాసాలు ఉన్నట్లు చరిత్ర కారులు ఆధారులు వెల్లడించారు.

అలాగే శాతవాహనుల నుంచి నిజాంలవరకు అనేక చారిత్రక ఆధారాలు లభ్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ కొత్త చరిత్ర అన్వేషణ బృందం చేసిన పురావస్తు పరిశోధనల్లో సిద్ధిపేటలో తొలి బాదామి చాళుక్యుల కాలం నాటి మహిషాసురమర్దిని విగ్రహాన్ని కనుకొనడంతో సిద్ధిపేట చరిత్రకు కొత్తనగిషీలు అద్దాల్సిన అవశ్యకత ఏర్పాడింది. సిద్ధి పేట జిల్లా దుద్దెడ మండలం అరెపల్లి వెంకటేశ్వరాలయం దగ్గర జరిపిన పరిశోధనల్లో ప్రాచీన అరుదైన మహిశషాసుర మర్దిని శిలావిగ్రహం వెలుగు చూసింది. .

సిద్ధిపేట జిల్లాకు చెందిన కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు అహోబిలం కరుణాకర్, మహ్మద్ నసి?ర్ ఇచ్చిన సమాచారం మేరకు కొత్త తెలంగాణ చరిత్ర బృదం కన్వీనర్ రామోజు హరగోపాల్, కో కన్వీనర్ వేముగంటి మురళీకృష్ణ , చరిత్రకారుడు ఈమని శివనాగిరెడ్డి ఈ విగ్రహాన్ని పరిశీలించి తొలి చాళుక్య కాలం నాటి 7వ శతాబ్దానికి చెందిన విగ్రహంగా నిర్ధారించారు. ఈ విగ్రహం 18 సెం.మీ. పొడవు, 10 సెం.మీ. వెడల్పు, 2సెం.మీ. మందం కలిగిన ఈ శిలాఫలకంలోని కింది భాగంలో మహిషాసుర మర్దిని ఎడమ చేత్తో దున్న పోతు ఆకారంలో వున్న మహిషాసురుని తోకపట్టుకుని కుడిచేత్తో శూలంతో రాక్షసుడి శరీరంలో గుచ్చుతున్నట్లుందని రామోజు హరగోపాల్ తెలిపారు.

అలాగే గతంలో విష్ణుకుండిన కాలంనాటి క్రీ.శ. 5వ శతాబ్దంనాటి మమహిషాసుర మర్దిని శిల్పం కీసర గుట్టలో లభించినట్లు తెలిపారు. పానుగల్లు లో అదే కాలానికి చెందిన మహిషాసురమర్దిని చిన్న శిలా ఫలకం లభించిందన్నారు. అయితే ఆరెపల్లిలో లభించిన ఈశిల్పం బాదామి లోని శిల్పంకంటే ముందు దని, తెలంగాణకు చెందిన బాదామి చాళుక్యుల కాలానికి చెందిన తొలి మహిషాసుర మర్దిని విగ్రహమని చరిత్ర కారులు భావిస్తున్నారు. అలాగే పెద్దపరిమాణంలో అమ్మవారి శిల్పాలు అలంపురరంలో లభించాయి. ప్రస్తుతం లభించిన వెంకటేశ్వరాలయం ముందర 9వ శతాబ్దం నాటి రాష్ట్ర కూటుల శైలి జైన చౌముకిని చరిత్రను కూడా కొత్త తెలంగాణ పరిశోధన బృందం కనుకుంది. పురావస్తు.చారిత్రక ప్రాధాన్యత కలిగిన తొలి చాళుక్య ప్రతిమాలక్షణం, శిల్పకళా శైలికి అద్దంపడుతున్న ఈ శిలాఫలకాన్ని భద్రపర్చి,భవిష్యత్ తరాలకు అందించాలని చరిత్ర కారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో రాష్ట్ర చరిత్ర, సంస్కృతిపై విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు ఆంధ్రుల చరిత్రనే తెలంగాణ చరిత్రగా అభివర్ణించిన సందర్భాల నుంచి తెలంగాణకు అత్యంత ప్రాచీన చరిత్ర ఉందనీ, అనేక రాజవంశాలు తెలంగాణ భూభాగాన్ని వేదికగా చేసుకు రాజ్యమేలారని చరిత్ర కారులు నిరూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ చరిత్రను సమగ్రమైన అధ్యయనంచేసి పునర్ లిఖించాల్సిన అవసరం ఉందని తెలంగాణ చరిత్ర కారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సింధూలోయకు సామాంతరంగా ప్రాచీన నాగరికత అభివృద్ధి చెందిన తెలంగాణలో విస్తృతంగా చరిత్ర అధ్యయనం చేసే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయి. వెలుగు చూడని చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవశ్యకత కూడా ఉంది.

ఉపాధ్యాయిని స్థానం మహోన్నతమైనది: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

కలెక్టరేట్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు. జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కలెక్టర్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.

మెదక్, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): ప్రతి మనిషి జీవితంలో ఉపాధ్యాయుడు ఉన్నాడని వారు చూపిన దారిలో విద్యార్థులను పయనింప చేసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు . మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా, తోపాటు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనదేశంలో ఉపాధ్యాయులకు దైవంతో సమానమైన స్థానాన్ని ఇచ్చారన్నారు. గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో పోల్చడం ద్వారా మన దేశంలో గురువు యొక్క స్థానం విలువ తెలుస్తుంది అన్నారు.

భారత మొదటి ఉపరాష్ట్రపతి రెండవ రాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరుగుతుందన్నారు. ప్రతి మనిషి జీవితంలో ఉపాధ్యాయుడు ఉన్నాడని , వారు చూపిన దారిలో పయనించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. సభ్యత సంస్కారం నేర్పేది ఉపాధ్యాయులేనని వారు చెప్పే సూచనలు, సలహాలు పాటించాలన్నారు.

పిల్లలకు మోటివేషన్ చేయడం ముఖ్యమని అప్పుడే వారు విషయ పరిజ్ఞానం తెలుసుకుంటారని అన్నారు. నేను కూడా ఒకప్పుడు నేను టీచర్ నే అని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులకే స్థానం ఉందని అంత గొప్ప స్థానాన్ని అలంకరించిన ఉపాధ్యాయుల కు మనం సముచిత స్థానం కల్పించాలన్నారు. జిల్లాలో ఇటీవలే కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయాలు ప్రారంభించుకున్నామని ,జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు అయింది త్వరలో దానిని కూడా ప్రారంభించుకుందామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అనేక పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యాభివృద్ధికి కృషి చేసిందని తెలిపారు.

ఉపాధ్యాయులు పిల్లలను చదువులో ఆణిముత్యాలుగా తయారు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవ గొప్పదని అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయల ను తదితరులను కలెక్టర్ , ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రాధా కిషన్ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జునగౌడ్ , ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబందాలు అధికారి మెదక్ చే జారీ చేయబడింది.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం - జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

సంగారెడ్డి, ఆసెప్టెంబర్ 5: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ ఆవరణలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్ట్ 30 మరియు 31వ తేదీలలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులలో లక్కీ డ్రా ద్వారా విజేతల ఎంపిక కార్యక్రమానికి జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రీజినల్ మేనేజర్ సుదర్శన్, టఎ ఖీఓ (ప్ర) దేవాదీనం తో కలిసి డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ప్రయాణికుల సమక్షంలో ఉదయం 10 గంటల నుండి10.30 వరకు డ్రా కార్యక్రమం నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణించిన మహిళా ప్రయాణికుల్లో లక్కీ డిప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేసారు. అందులో మొదటి బహుమతి రూ. 25,000/- బాలమని రామక్కపేట్ కు, రెండో బహుమతి రూ. 15,000/- కల్పన, సిద్దిపేట్ కు, మూడో బహుమతి రూ. 10,000/- సిహెచ్. వసంత, సంగారెడ్డి. విజేతలుగా నిలిచారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. విజేతలకు ఈనెల 8వ తేదీ ఎంజీబీఎస్ లో టి ఎస్ ఆర్ టి సి ఎండి సజ్జనార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.ఉపేందర్ ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

అద్దె భవనాల్లోనే 12,221 అంగన్‌వాడీ కేంద్రాలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 5:తెలంగాణ రాష్ట్రంలో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కునారిల్లుతున్నాయి. ఉమెన్ డవలెప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ఏటా ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా అద్దె భవనాలు, చాలీచాలని ఇరుకు గదుల్లోనే నడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ఇరుకు గదుల్లోనే చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, టీచర్లు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

ఆ గదుల్లోనే పిల్లల ఆటవస్తువులు, వంట సామగ్రి, బియ్యం, పప్పు, గుడ్లు, బాలామృతం, పాలపాకెట్లు ఇతర సామాగ్రి భద్రపర్చలేక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు ఆడుకోవాలన్నా, పాఠాలు నేర్చుకోవాలన్నా, భోజనం చేయాలన్నా అంతా అక్కడే. గర్భిణీలకు, బాలింతలకు భోజనం వడ్డించేది కూడా అక్కడే. రాష్ట్రంలో కొన్ని కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తుంటే మరికొన్ని ప్రభుత్వ పాఠశాల భవనాల్లో కొనసాగు తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నడుస్తున్న కేంద్రాలకు కూడా సరైనా వసతులు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీలను బలోపేతం చేస్తున్నామని, చిన్నారులకు, గర్భిణీలకు బలమైన పౌష్టికాహారాన్ని కూడా అందిస్తున్నామని అధికారులు అంటున్నారు. ఈక్రమంలోనే తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు. ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించారు, ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని 'యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ'.. మహిళ, శిశు సంక్షేమ శాఖకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయగా అధికారులు కీలక సమాచారం అందించారు.

తెలంగాణలో మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు 35,700 ఉన్నాయి. ఇందులో మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 31,711 కాగా, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 3,989 ఉన్నాయి. మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలకు మెయింటెనెన్స్ కింద రూ. 2000 ఇస్తుండగా, మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.1000 ఇస్తున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ 12,221 అంగన్ వాడీ కేంద్రాలు ఇంకా అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని మహిళ శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సమాచారం ఇచ్చారని యూత్ ఫర్ యాంటీ-కరప్షన్ పౌండర్ రాజేంద్ర తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు సూక్ష్మ పోషకాలతో ఫోర్టిఫైడ్ చేయబడిన రోస్ట్ గోధుమలు, వేయించిన శనగపప్పు, పాలపొడి, చెక్కర, ఆయిల్, మెత్తగా పొడి చేసిన ఎంటిఎఫ్ లేదా బాలామృతం అందిస్తున్నట్లు అధికారులు వివరాలు వెల్లడించారు. ఒక్కొక్క లబ్ధిదారునకు, ఒక్క రోజుకి 100 గ్రాముల చొప్పున 25 రోజులకు ప్రతినెల మొదటి రోజున రెండున్నర కిలోల ప్యాక్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారానికి 4 చొప్పున నెలకి 16 గ్రుడ్లు ఇస్తున్నట్లు తెలిపారు. 3 సంవత్సరముల నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతిరోజు (75 గ్రా బియ్యం, 15గ్రా పప్పు, 5గ్రా ఆయిల్, 25గ్రా కూరగాయలతో) వేడి భోజనం అందిస్తున్నారు.

ప్రతి రోజు 20 గ్రాముల స్నాక్స్, వారానికి 4 గ్రుడ్లు చొప్పున నెలకి 16 గ్రుడ్లు అందిస్తున్నారు. గర్భిణీ, బాలింతలకు ఒక సంపూర్ణ భోజనం పెడుతున్నట్లు తెలిపారు. సంపూర్ణ భోజనం అంటే 150 గ్రాముల అన్నం, 30 గ్రాముల పప్పు, 16 గ్రాముల ఆయిల్, 50 గ్రాముల ఆకుకూరలతో పాటు 200 మి.లీ. పాలు, ఒక గ్రుడ్డు ప్రతిరోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తున్నట్లు ఆర్టీఐ వివరాల్లో అధికారులు వెల్లడించారు.

గుండెపోటుతో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

ఖమ్మం, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ గత మేనెలలో గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ వేంకటేశ్వర్లు కుటుంబానికి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డా.వినీత్.జి తన చేతుల మీదుగా 8లక్షల రూపాయల చెక్కును అందజేశారు. భద్రతా విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు యాకోబ్ పాల్గొన్నారు.

పలువురు ఉపాధ్యాయులకు లక్ష్మీదేవి పురస్కార్ అవార్డుని ప్రధానం

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాతృదేవోభవ సత్సంగ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కాన్ఫరెన్స్ హాల్లో సూర్యలోక కాంప్లెక్స్ అబిడ్స్ హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ రంగాల్లో సేవలందించిన ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించి లక్ష్మీదేవి పురస్కార్ అవార్డుని ప్రధానం చేశారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కేబీ శ్రీధ

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది - ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): స్థానిక సిరిసిల్ల (అగ్రహారం) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలోని అన్ని వృత్తుల కంటే మహోన్నతమైనదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తారని, వారు ఉన్నత స్థాయిలో చేరుకొని స్థిరపడినప్పుడే ఉపాధ్యాయులు ఎంతో సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ, సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ముఖ్య వక్తగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులు విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించడంతో పాటు వారి జీవితానికి మార్గదర్శకత్వం అందిస్తారని తెలిపారు. మనం బతకడానికి దారి చూపేది గురువులేనన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు.

తదనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను విద్యార్థులు శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ మధురాజేశ్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అఫ్సారీ ఉస్మానీ, వై. నర్సయ్య, డాక్టర్ కె.వై.కరుణ, కె. మధుబాబు, దీపిక, అర్జున్, ఫకీర్ బాబా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జంట జలాశయాలకు భారీ వరద.. గేట్లు ఓపెన్ చేసి దిగువకు నీరు విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 5: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ కారణంగా జంట జలాశయాలకు భారీగా ఇన్ ఫ్లో వస్తుండటంతో మూసీ నదిపై ఉన్న ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ల 12 వరద గేట్లను తెరిచి.. నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. నగరంలో సోమవారం నుంచి వర్షం కురుస్తోంది.

హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై డ్రైనేజ్ బోర్డు నీటిని దిగువకు విడుదల చేసేందుకు ఉస్మాన్ సాగర్ ఆరు గేట్లను రెండు అడుగుల మేర తెరిచింది. ఇవ్వాల (మంగళవారం) మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇన్ ఫ్లో 1,500 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1,380 క్యూసెక్కులు నమోదైంది. అదేవిధంగా హిమాయత్ సాగర్‌కు ఎగువ నుంచి భారీ ఇన్‌ఫ్లోలు వస్తుండటంతో.. జలాశయంలోకి ఇన్ ఫ్లో 4 వేలకు చేరింది. దీంతో ఆరు క్రస్ట్ గేట్లను తెరిచి 4,120 క్యూసెక్కుల ను దిగువకు విడుదల చేసినట్టు తెలిపారు అధికారులు.

జంట జలాశయాల గేట్లను తెరిచిన నేపథ్యంలో, మూసీ పరిసర ప్రాంతాల ప్రజలను ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మూసీ నది ఒడ్డున ఉన్న చాదర్‌ఘాట్‌లోని కొన్ని ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. మరోవైపు నగరం నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ సరస్సులో నీటిమట్టాన్ని జీహెచ్ఎంసీ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. హుస్సేన్‌సాగర్‌లో ఫుల్ ట్యాంక్ లెవల్ దగ్గరకు వస్తున్న నీరు 513.42 మీటర్లకు చేరుకుంది

పేదల గోస తెలిసిన ప్రభుత్వం బీఆర్ఎస్ : మంత్రి జగదీష్ రెడ్డి

నూర్యపేట, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): నిరు పేదలకు వరం జీవో 58 అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూర్యాపేటలోని సుందరయ్య నగర్‌లో ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు వేసుకున్న 95 మంది పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందించామని మంత్రి తెలిపారు.

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నిజామాబాద్, సెప్టెంబర్ 5: సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ పదిలంగా ఉంటుందని, సీఎం కేసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్ మండలం కోమన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, మెండోరా మండలం దూదిగాం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు యువజన సంఘాల సభ్యులు మెరుగు రాకేష్, సతీష్, మహేష్ ఆధ్వర్యంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు.

వారికి గులాబీ కండువా కప్పి మంత్రి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు యువకులు బీఆర్ఎస్, కేసీఆర్‌కు మద్దతుగా ఉంటామని రావడం తనకు మరింత బలం చేకూరినట్లైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో నియోజక వర్గ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానన్నారు.

గూడు లేని వారు ఎన్నోఏండ్ల నుంచి అభద్రతా భావంతో ఉంటున్నారన్న మంత్రి సుందరయ్య నగర్ ప్రజల ఇరవై ఏండ్ల కలఈ రోజు నెరవేరిందన్నారు. మీ కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదవాళ్ల ఎన్నో ఏళ్లుగా ఏ హక్కు లేకుండా జీవించడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి ఇండ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చూట్టారన్నారు.

పేదలకు సొంత నివాసాల పేరుతో ఇండ్లు నిర్మించి, వారి పేరుతో బ్యాంకుల్లో అప్పులు మోపిన చరిత్ర గత పాలకులది అయితే, 4000 కోట్లు మాఫీ చేసి రుణ విముక్తులను చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు మహిళలు, పేదలే కేంద్రబిందువు అన్నారు. మహిళలు, పేదలు బాగుంటేనే తెలంగాణ సార్థకమైనట్లు అని నమ్మే నాయకుడు కేసీఆర్ అన్న మంత్రి, ఇండ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

మారో విడతలో 45మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, కౌన్సిలర్ మాలోతు కమల, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ సంబురాలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆద్యంతం కట్టుకున్నాయి. ముందుగా సర్వేపల్లి రాధ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు మంత్ర ముగ్ధులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సన్నిధి వెంకట కృష్ణ, ప్రిన్సిపల్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క శక్తి ఉపాధ్యాయునిదే. మనం ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం. మననీ మన కర్తవ్యాన్నిగుర్తుంచుకుని, దానికి అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగ విదులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి వారి అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి యొక్కప్రాధాన్యతను, విలువలను వారి వారి మాటల్లో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సహోద్యోగితో భర్త చాటుమాటు వ్యవహారం

-భగ్గుమన్నభార్య.. ఏకంగా కార్యాలయంలోనే భర్తపై చెప్పులతో దాడి

పట్నా సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఆఫీసులో సహోద్యోగితో చాటుమాటు వ్యవహారం నడుపుతున్న భర్తను ఓ రేంజ్‌లో ఉతికిఆరేసిన మహిళ ఉదంతం బిహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో వెలుగుచూసింది. మహిళా అధికారితో తన భర్త వివాహేతర సంబంధం నడుపుతుండటంతో భగ్గుమన్న మహిళ ఏకంగా కార్యాలయంలోనే భర్తపై చెప్పులు విసిరవేసి వెంబడించి మరీ దాడి చేసింది. భార్య నుంచి తప్పించుకునేందుకు భర్త కార్యాలయం నుంచి బయటకు పరుగులు పెట్టినా అతడిని వెంటాడి మరీ చితక్కొట్టింది. సహోద్యోగితో రాసలీలలు సాగిస్తూ తమను పట్టించుకోవడం లేదని, కుటుంబం నడిచేందుకు తనకు డబ్బులు కూడా ఇవ్వడం లేదని మహిళ వాపోయింది. గత ఏడాదిగా భర్త ప్రవర్తనతో విసుగుచెందిన తాను పుట్టింట్లో ఉంటున్నానని, తనతో పాటు పిల్లల బాగోగులను ఆయన పట్టించుకోలేదని చెప్పారు. భర్త మొత్తం సంపాదనంతా అక్రమ సంబంధానికే తగలేస్తున్నాడని ఆరోపించింది. తండ్రి ప్రవర్తన బాగోలేదని వారి కూతురు కూడా ఆరోపణలు గుప్పించింది.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని సాయి నగర్ మరియు ఉపగడ్డ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సతీ మనోజ్ కుమార్ ముందుగా డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజును 1962 నుంచి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గాజరుపుకుంటున్నామని 1888లో తమిళనాడులోని తెలుగు కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్ గారు 21 ఏళ్లకే ప్రొఫెసర్ అయ్యి వివిధ హోదాలో సేవలు అందించారని 1946 లో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా కీలకపాత్ర పోషించారని అన్నారు 1952 నుండి 1962 వరకు భారత తొలి రాష్ట్రపతిగా మరియు ఉపరాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయ వృత్తి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నట్లు వివరించారు భవిష్యత్ తరాలను సమున్నతంగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపా ధ్యాయులు శ్రీమతి సతీ మనోజ్ కుమార్ , సీనియర్ ఉపాధ్యాయులు దేవరకొండ ప్రభాకర్, బాస దివ్యశ్రీ ,నాజియా, ఇస్రత్ , శ్రావణి, అర్చన, శ్యామల ,లావణ్య , శ్రీనివాస్ ,విశాల్ కుమార్ తదితరుల ను శాలువాలతో సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు పలువురు పాల్గొన్నారు.

శారీరక పెరుగుదల - మెదడు వృద్ధికి అవసరమైన పోషకాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: పసిపిల్లల ఆహారంలో భాగంగా అవకాడోలు పెడితే శారీరక పెరుగుదలకు కావాల్సిన కేలరీలను అందించడమే కాకుండా ఇందులో ఉండే కొవ్వు మెదడు వృద్ధికి ఎంతగానో తోడ్పడనుందని కన్సల్టెంట్ న్యూట్రిషనిస్ట్ హెనా నఫీస్ తెలిపారు. బిడ్డకు పాలు పట్టడం చాలా ఉత్తేజకరమైనదని, ఒక్కోసారి సవాలుతో కూడుకున్నదని తెలిపారు. శిశువు ఆహారం ఆకర్షణీయంగా ఉండటం చాలా ముఖ్యమన్నారు. అవి పెరుగుదల, అభివృద్ధికి తోడ్పడే పోషకాలతో సమృద్ధిగా ఉండాలన్నారు. అవకాడోలు ఈ పరిధిలోకి వస్తాయన్నారు. ఆకుపచ్చ పోషకాలతో నిండిన పండు బిడ్డకు ఉత్తమమైన ఆహారమన్నారు. భారతదేశంలో విద్యా ప్రచారంలో భాగంగా వరల్డ్ అవకాడో ఆర్గనైజేషన్ కొన్ని రుచికరమైన వంటకాలతో పాటు అవకాడోల ప్రయోజనాలను తెలియజేస్తుందన్నారు. ఇది అత్యంత రక్షిత విటమిన్ సీ కంటెంట్‌తో పిల్లల రోగనిరోధక శక్తికి సపోర్ట్ చేయనుందన్నారు. అవకాడోలు అధిక శక్తిని కలిగి ఉంటాయన్నారు. చిన్నపాటి ఆకలితో ఉన్న పిల్లలకు, గజిబిజిగా తినే పిల్లలకు ఇది ఒక ఆదర్శవంతమైన ఆహారం అవుతుందని తెలిపారు. ఇది సులభంగా మ్యూర్ చేయబడుతుందన్నారు. శిశువుకు కాన్పు కోసం వెళుతున్నట్లయితే.. మొదటిసారి తినేవారికి అవకాడో ముక్కలను అందించవచ్చని పేర్కొన్నారు. అవకాడో స్టిక్స్ వంటి వెజిటబుల్ క్రూడిట్‌లు పిల్లలకు చేయి, కన్ను, నోరు తాలుకా సమన్వయం నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయని తెలిపారు. అవకాడోలు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయన్నారు. ఇవి శిశువుల మెదడు, నరాలు, కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఏ,డీ,ఈ,కే వంటి విటమిన్లు.. ఇవన్నీ పిల్లల ఎదుగుదల, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆరోగ్యకరమైన కణాల అభివృద్ధికి ఫోలేట్, రోగనిరోధక వ్యవస్థ, గుండె, ఎర్ర రక్త కణాలు, చర్మం, వెంట్రుకలకు సరిపడ విటమిన్ ఈ, కే అధికంగా ఉంటాయన్నారు. ఇది రక్తం గడ్డకట్టడానికి, ఎముకల నిర్మాణానికి అవసరమైనదన్నారు. ఈ గ్రీన్ సూపర్‌ఫుడ్ విటమిన్ సీ, బీ6, బీ1, బీ5, బీ2, బీ3లకు మూలమన్నారు. గ్రాముకు గ్రాము, అరటిపండ్ల కంటే అవకాడోస్‌లో ఎక్కువ పొటాషియం ఉంటుందన్నారు. అవకాడోలో మెగ్నీషియం కూడా ఉంటుందన్నారు. ఇది ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థ, కండరాల పనితీరు, రోగనిరోధక వ్యవస్థ, గుండె ఆరోగ్యానికి తోడ్పడనుందన్నారు. అవోకాడోస్‌లోని అధిక ఫైబర్ కంటెంట్ శిశువు జీర్ణవ్యవస్థకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి

జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం నెలకొంది. పిడుగుపాటుకు ముగ్గురు బలయ్యారు. చిట్యాల మండలం కైలాపూర్‌లో మిరపనారు నాటుతుండగా పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతి చెందారు. మృతులను సరిత(30), మమత(32)గా గుర్తించారు. కాటారం మండలం దామెరకుంటలో పిడుగుపడి రైతు మృతి చెందాడు. పొలం పనుల్లో నిమగ్నమైన రైతు రాజేశ్వర్ రావు(46)పై పిడుగు పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

వనపర్తి జిల్లాలో ఇద్దరు మృతి

వనపర్తి మండలం పెద్దగూడెంలో విషాదం నెలకొంది. వేర్వేరు చోట్ల చెరువుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పెద్దగూడెం శివారులో ఉన్న కుంటలో పడి ఆరేండ్ల బాలుడు మృతి చెందాడు. కొత్త చెరువులో శంకర్ నాయక్ అనే వ్యక్తి మునిగి ప్రాణాలు కోల్పోయాడు. శంకర్ నాయక్ చేపలు పట్టేందుకు వెళ్లి నీట మునిగినట్లు స్థానికులు తెలిపారు. ఇద్దరి కుటుంబాల్లో విషాదం నెలకొంది.

ప్రగతి నగర్‌లో విషాదం.. నాలాలో గల్లంతైన బాలుడు మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 5: బాచుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీ వద్ద ఓ బాలుడు నాలాలో కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. నాలాలో కొట్టుకుపోయిన బాలుడు మిథున్(4) మృతదేహాన్ని స్థానికంగా ఉన్న తుర్క చెరువులో డీఆర్ఎఫ్ బృందాలు వెలికితీశారు. మిథున్ మృతదేహాన్ని చూసి.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

మిథున్ మంగళవారం మధ్యాహ్నం తన ఇంటి ముందు ఆడుకుంటూ వెళ్లి.. నాలాలో పడిపోయాడు. దీంతో వరద నీటికి ఆ బాలుడు కొట్టుకుపోయాడు. స్థానికులు గమనించి, అధికారులకు సమాచారం అందించారు. నాలాలో కొట్టుకుపోయిన మిథున్.. నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప వద్ద తేలాడు. అప్రమత్తమైన స్థానికులు, డీఆర్ఎఫ్ బృందాలు బాలుడిని బయటకు తీసేందుకు యత్నించారు. కానీ ఆ ప్రయత్నం విఫలం కావడంతో, బాలుడు మళ్లీ చెరువులోకి కొట్టుకుపోయాడు. దీంతో బాలుడి ఆచూకీ కోసం ప్రగతి నగర్ తుర్క చెరువులో డీఆర్ఎఫ్ బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి, మిథున్ మృతదేహాన్ని వెలికితీశారు.

వికారాబాద్ లో కుండపోత వర్షంతో రోడ్లన్నీ జలమయం

వికారాబాద్, ఆగస్టు 5 (ప్రభ న్యూస్): ఆకాశానికి చిల్లు పడిందా అనే విధంగా గత మూడు గంటలుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలతో పాటు పరిసర మండలాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల్లో ఈ వర్షం అత్యధికంగా ఉండడంతో జన జీవనం పూర్తిగా స్తంభించింది. రోడ్లన్నీ పూర్తిగా నిర్మాణస్యంగా కనిపించాయి. ప్రధానంగా మూసి నది పొంగి ప్రవహిస్తున్నంతో వికారాబాద్, నవపేట్, శంకర్ పల్లి తదితర మండలాల్లో నదీ పరివాహక ప్రాంతాల్లో పంటలన్నీ పూర్తిగా నీట మునిగాయి

. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ బస్టాండ్ రోడ్డు ఆలంపల్లి రోడ్డు మద్దులో చిటెంపల్లి రోడ్డు ధన్నారం రోడ్డు పూర్తిగా నీటితో నిలిచిపోయాయి.

రోడ్డు లోపల నిండి పొంగి ప్రవహిస్తుంది ధన వద్ద గల రోడ్డు వంతెన పూర్తిగా నీట మునిగింది. పోలీస్ రెవెన్యూ అధికారులు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని హెచ్చరిస్తున్నారు

ఉదయం 4 గంటల నుండి ఏక దాటిగా వర్షం కురుస్తుండ టము తో రోడ్లన్నీ

పూర్తిగా జలమయమయ్యాయి. జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా వర్షంతో నిండిపోయింది. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి.

గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా పూర్తిగా వర్షాలు పడక రైతన్నలు వర్షం కోసం ఎదురుచూడగా ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో పంటలు నాశనమైతన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి:పరికపల్లి

-ఖమ్మంలోపదికిపది సీట్లుగెలవాలి

-పథకాలపేరుతో మోసంచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

ఖమ్మం, సెప్టెంబర్ 5:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్లమండల కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ...దళితబందు పదకాన్ని బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ బందుగా మార్చారని వైరా నియోజకవర్గంలో ఉన్న నిరుపేద దళితులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. బీసీ బందు పేరుతో ఊరికి రెండిచ్చి బీసీలను, దళితబందు పేరుతో దళితులను మోసం చేస్తున్నారని కేవలం ఎలక్షన్ స్టంట్ మాత్రమేనని గతంలో దళితులకు మూడు ఏకరాల భూమి హామీ ఎటుపాయిందనీ ఏరు దాటగానే తెప్ప తగలేసిన చందాన ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలని మభ్యపెడుతున్నారని ఇంటికి కేజీ బంగారం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయ్యారని ఏం ఇచ్చిన తీసుకొని కాంగ్రెస్ కి ఓట్ వేయాలని కొరారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చిన ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వములో భట్టి విక్రమార్క నాయకత్వంలో పదికి పది స్థానాలు సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. త్వరలోనే పొంగులేటి అభిమానులు ఖమ్మం నుంచి భద్రాచలం వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఖమ్మంలో పదికి పది గెలవాలని పాదయాత్ర చేస్తామని తెలిపారు.

25 ఏళ్లలోపు యువత గోవింద కోటి రాస్తే వీఐపీ దర్శనం : టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 5:తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన పాలకమండలి తొలి సమావేశం మంగళవారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

తిరుపతిలోని అన్నమయ్య భవన్‌లో పాలకమండలి సమావేశ అనంతరం సమావేశ వివరాలను చైర్మన్ మీడియాకు వివరించారు.

సనాతన ధర్మ వ్యాప్తి జరగాలని, యువతలో భక్తి పెంచడానికి అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రామకోటి మాదిరిగా గోవింద కోటి రాయించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. 25 ఏళ్లలోపు యువత గోవింద కోటి ని రాస్తే వారి కుటుంబానికి వీఐపీ దర్శనం కల్పిస్తామని వెల్లడించారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా భగవద్గీత పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ముంబాయి బాంద్రాలో వేంకటేశ్వరస్వామి ఆలయం, సమాచార కేంద్రం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే 29 స్పెషలిస్ట్, 15 చిన్నపిల్లల వైద్యులతో పాటు 300 మంది ఉద్యోగుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

వీటితో పాటు రూ. 2.16 కోట్లతో టీటీడీ ఆస్పత్రుల్లో మెడిసిన్ కొనుగోలు, 47 వేద అధ్యాపక పోస్టుల నియామకాలకు పాలకమండలి సమావేశం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 18 నుంచి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

స్వామివారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 18 నుంచి 26 వరకూ జరుగుతాయని చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అధిక మాసం కావడం వల్ల అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 18న ధ్వజారోహణం సందర్భంగా సీఎం జగన్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని, అదే రోజు టీటీడీ క్యాలెండర్‌లు, డైరీలను ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

రూ. 2 కోట్ల వ్యయంతో చంద్రగిరి మూలస్థాన ఆలయ పునఃనిర్మాణం, రూ. 49.5 కోట్లతో టీటీడీ ఉద్యోగుల క్వార్టర్స్ మరమత్తు పనులకు నిధులు కేటాయించామన్నారు. పోటులో పెండింగ్‌లో ఉన్న 413 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతికి విజ్ఞప్తి చేయాలని సమావేశం నిర్ణయించినట్లు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ ఉద్యోగులు నివాసం ఉంటున్న కేశవాయనగుంట వద్ద అభివృద్ధి పనులకు రూ. 4.15 కోట్లు కేటాయించామన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS AT SECUNDERABAD
O.P.NO.150 OF 2023

Between;
Smt. P. Pochamma & Another
...Petitioners
AND
Mr. D. Bhagyaraju & Others
...Respondents.

To.
1. Mr. Danyasi Bhagyaraju, S/o. D. Venu, (Owner of Crime Vehicle) Aged about: Major, Occ: Business, R/o. at P.No. 393, Patta No.310, Viswakarma Colony, Suraram Village, Quthubullapur Mandal, Medchal-Malkajgiri District. T.S- 500 055.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.**20,00,000/-** and the same is posted for your appearance on **8-09-2023.**

You are advised to appear on **8-09-2023.** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

M/s. BANDI KALAVATHI REDDY (TS/1917/2012)
GODUGU KRISHNA (TS/1539/2017)
Advocates
H.No.3-12-126/1/405, P.S. Residency, P.S. Colony, Ramanthapur, Amberpet, Hyderabad-13.
kalavathireddy61@gmail.com
Counsel for Petitoners.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publ